"బాణం" మార్కు కిర్పూరం బిళ్లలు మరియు "రెయిన్‌బో" అతి సువాసన గల అగరుబత్తీ "RAIN BOW" లనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay-9.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. H. 506 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 143

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams. Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 24-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

302175

'అవసరమైతే కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖ దాటేందుకు సిద్ధం'

లోక్‌సభలో చవాన్ ప్రకటన: పాక్ దాడుల నివారణలో సమితి పరిశీలకులు అశక్తులైనట్లు వెల్లడి

ఇరాన్ రాయబారి డా. జలాల్ ఆబోదా, రాజదూతగా తన నియామక పత్రాలను మొన్న బుధవారనాడు రాష్ట్రపతికి సమర్పించారు.

విద్రోహుల దురాగతాలవల్ల గ్రామీణప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

కాశ్మీర్ పరిణామాలపై బ్రిటన్ వైఖరి

"సన్ డే టైమ్స్" కథనం

పొరపాటని వెల్లడి

లండన్, ఆగస్టు 23 : కాశ్మీరులో కొత్తగా కలిగిన పరిణామాల విషయమై భారతదేశం వాదాన్ని, భారత హైకమిషనర్ డా. జీవరాజ్ మెహతా బ్రిటన్‌కు వివరించగా, ఆ వాదంపట్ల ఏమాత్రం సానుభూతి వ్యక్తం కాలేదంటూ ఒక పత్రికలో ఏడిన వార్త "పొరబాటు" అని కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు.

("సన్‌డే టైమ్సు" పత్రిక థీర్మీ విలేఖరి నిన్న ఈ వార్త పంపాడు.)

డా. మెహతా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ పాక్సార్, కామన్వెల్తు సంబంధాల కార్యాలయానికి వచ్చినప్పుడు వారి వాదాన్ని సానుభూతితో వినటం జరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

"భారతదేశానికి ఆర్థిక లేదా సైనిక సహాయం అందజేయడాన్ని వ్యతిరేకిస్తూ పాకిస్తాన్ చేస్తున్న వాదాన్ని వివరించడానికి "కామన్వెల్తు సంబంధాలశాఖ సహాయ కార్యదర్శి శ్రీ సి.ఎన్. పీకార్డు, వాషింగ్టన్‌కు హుటాహుటిన వెళ్లారంటూ" వెలువడిన మరొక వార్తను ప్రస్తావించి, వాషింగ్టన్‌లో శ్రీ పీకార్డు సమాలోచనలు "హామూలుగా" జరిగే సమాలోచనలనీ, బ్రిటిష్ పత్రికలు పేర్కొన్న లంకాలో వాటికి సంబంధంలేదనీ ఆ ప్రతినిధి వివరించారు.

శ్రీ శాస్త్రితో శ్రీ బౌల్స్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ నేడు ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని 40 నిముషాలపాటు సంభాషణలు జరిపారు.

అమెరికా వెళ్లివచ్చిన తర్వాత శ్రీ బవుల్స్ శ్రీ శాస్త్రిని కలుసుకోవటం ఇదే మొదటిసారి.

సరిహద్దుకు ఆవల పెద్ద సంఖ్యలో పాక్ మూకలు సమీకృతమై ఉన్నట్లు రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 :

"కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖ రక్షణకు దానిని దాటి వెళ్ళడమే అవసరమని భావిస్తే, భారత్ అందుకు వెనుకాడబోదు' అని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

జమ్మూ, కాశ్మీర్ పరిస్థితిపై ప్రకటన అనంతరం సభ్యుల అనుబంధప్రశ్నలకు సమాధానంచెబుతూ ఆయన పై విధంగా అన్నారు.

కాశ్మీర్‌లోని ఐక్యరాజ్యసమితి పరిశీలకుల వైఖరిపైన సభ్యులు ఆగ్రహావేశాలతో ప్రశ్నించగా సమాధానం చెబుతూ, పాకిస్తానీయులు యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి జరిపే దాడులను నిరోధించే విషయంలో సమితి పరిశీలకులవల్ల "ప్రయోజనం లేకపోయింది" అని శ్రీ చవాన్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి పరిశీలకులవల్ల ప్రయోజనం లేకుండా పోయినప్పటి విషయం దృష్ట్యా ప్రభుత్వం గైకొనే చర్యలేమిటని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెచ్.ఎన్. ముఖర్జీ మరి ఒకరిద్దరు సభ్యులు కోపంతో ప్రశ్నించారు.

ప్రధానిశాస్త్రి, జోక్యంకల్పించుకొని ఇట్టి పరిస్థితిలో కొత్తపరిణామాలేవైనా ఉన్న సందర్భాలలో ప్రభుత్వప్రకటనలు చేసినప్పుడల్లా, అదనపు సమాచారానికై ప్రశ్నలను గుప్పించవలదని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నానని అలా జరిగే పక్షంలో అసలు సభలో ప్రకటనలు చేసే విషయంలోనే ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకోవలసి రావచ్చునని అన్నారు.

రక్షణమంత్రి శ్రీ చవాన్ తమ ప్రకటనలో ఈ క్రింది వివరాలు తెలిపారు :

యుద్ధ విరమణ రేఖ పొడవునా పాకిస్తాన్ దాడులను తిప్పి కొట్టాము. విద్రోహులకు అపారంగా జనష్టం కలిగించాము. "యుద్ధ విరమణ రేఖపొడవునా పరిస్థితులలోనే మనం నిండుకుండలా ఉన్నాము".

జమ్మూ, కాశ్మీర్ ప్రాంతంలోనే 3 నుంచి 5 వేల మంది దాకా పాక్ విద్రోహులను ఎదుర్కొనే విషయం దృష్ట్యా మన సైనిక చర్యలు సాగవలసి వున్నది.

జమ్మూ, కాశ్మీర్ పోరాటంలో భాగంగానే, ప్రత్యేకంగా యుద్ధ విరమణ రేఖ సమీప ప్రాంతంలోని గ్రామాల ప్రజలను రణరంగానికి దగ్గరలో నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించే సమస్య ఉన్నది.

"జమ్మూ డివిజన్‌లో కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ ప్రాంతంలో నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపవలసి వచ్చింది."

పోరాటం చెలరేగి ప్రజలకు కష్టాలు కలిగే సందర్భంలో వారిని అక్కడినించి తరలించడమనేది అనివార్యం. పాక్ విద్రోహులు కాశ్మీర్ గ్రామాలలోని అమాయక ప్రజలపై జరుపుతున్న దుష్కర్మల దృష్ట్యా వారిని తరలించే కార్యక్రమం సరింత త్వరితంగా నిర్వహించవలసి వచ్చింది.

జమ్మూ — కాశ్మీర్‌లోని పరిణామాలను గురించి పార్లమెంటుకు ఎప్పటికప్పుడు తెలియజేసే ఏర్పాటులో ప్రథమ ఘట్టంగా నేడు రాజ్యసభలో కూడా పైన పేర్కొన్న విషయాలనే రక్షణసామగ్రుల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ.యమ్. థామస్ ప్రకటించారు.

కాశ్మీర్ లోయలో పాక్ విద్రోహులనిర్మూలించేకార్యక్రమాన్ని ఉధృతంగా సాగిస్తున్నామనీ, ఇటీవల కొంతకాలంగా పెద్ద సంఘటనలేమీ లేవనీ అయన వివరించారు.

పాక్ విద్రోహులను వెంటాడి తరమడం, వారిపై హఠాత్తుగా దాడులు జరపడం, వారిని అపారంగా వధించడం వల్ల వారు, ధైర్యాన్ని కోల్పోయి యుద్ధవిరమణరేఖ అవ

(మిగతా 5 వ పేజీలో)

జెమినీ-5 వ్యోమ నౌక

47 ప్రదక్షిణాలకు. కూపర్, కొనాడ్‌లకు అనుమతి

హూస్టన్, టెక్సాస్, ఆగస్టు 23 : అమెరికన్ వ్యోమగాములు గార్డన్‌కూపర్, చార్లెస్ కొనాడ్‌లను 47 సార్లు భూప్రదక్షిణంచేయటానికి నేడు అనుమతినిచ్చారు.

వారు 8 రోజులపాటు అంతరిక్షయానం చేయవలసి ఉంది. అందులో ఇప్పుడు అనుమతించబడినది మూడవ వంతు.

ఆయూబ్‌కు కొసిగిన్ సందేశం

రావల్పిండి, ఆగస్టు 23 : పాకిస్తాన్‌లో రష్యా చార్జిడి ఎఫైర్స్‌గా ఉంటున్న శ్రీ బి. ఎల్. జినోవీవ్ సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్, శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు పంపిన వ్యక్తిగత సందేశాన్ని నేడిక్కడికి కొని తెచ్చారు.

ఈ సందేశం కాశ్మీరులో ఇటీవల ఏర్పడిన క్లిష్ట పరిస్థితులకు సంబంధించినదై ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ సందేశాన్ని రేపు ఉదయం శ్రీ జినోవీవ్ ఆయూబ్‌కు అందజేస్తారు.

పాకిస్తాన్ అధ్యక్షుడి శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్ పేడొక సందేశం పంపారని ఆసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ కరాచీనుంచి తెలియజేసింది.

శ్రీ చార్లెస్ కాన్‌రాడ్.

శ్రీ ఎస్. గార్డన్ కూపర్.

8 రోజులపాటు జెమిని అంతరిక్ష యాత్ర

పరికరాల లోపాలు సర్దుకొన్నట్లు ప్రకటన: కొత్తరికార్డు స్థాపనాయత్నం

హూస్టన్ (టెక్సాస్), ఆగస్టు 23 :

అమెరికన్ అంతరిక్షనౌక "జెమిని-5"లో విద్యుచ్ఛక్తి యంత్రపరికరాలలో ఏర్పడిన లోపాలు సర్దుబాటు అయినవి. కూపర్, కొనాడ్‌లు ఇప్పటికే 10 లక్షల మైళ్ళకుపైగా అంతరిక్షంలో ఎయినించారు. తొలుత నిర్ణయించిన కార్యక్రమాను సారం మొత్తం 8 రోజులపాటు 'జెమిని-5' అంతరిక్షయానం కొనసాగించాలని అమెరికన్ అధికారులు నిర్ణయించారు.

"జెమిని—5 లో అంతా సవ్యంగా ఉన్నట్లు" అమెరికన్ రోదసీయాత్రికులు సందేశం పంపారు. అందులో విద్యుచ్ఛక్తి పరికరాలు సవ్యంగా పనిచేస్తున్నాయి.

ఆ రోదసీ నౌకలోని ఇంధనోత్పాదక 'సెల్స్' లో ప్రాణవాయువు ఒత్తిడిస్థాయిని పెంపొందించే ఉత్పాదక యంత్రం విఫలం కావడంతో అరుసార్లు మాత్రమే భూప్రదక్షిణం చేసిన వెంటనే "జెమిని—5"ను భూమికి దింపివేయాలని ఒకదశలో నిర్ణయించడం జరిగింది.

నిన్న వారు 22 వ పర్యాయం భూప్రదక్షిణచేసే సమయానికి ఆ యంత్రపరికరాలలోని లోపాలు వాటికవే సర్దుబాటు అయినవి. తత్ఫలితంగా "జెమిని—5"ను దింపివేసే సంకల్పాన్ని విరమించి,, తొలి కార్యక్రమాన్ని పూర్తిచేయాలని నిర్ణయించడం జరిగింది. అయితే "జెమిని—5" దానినుంచి ప్రయోగించిన "రాడార్‌నౌక"ను చేరుకోగలిగితే ఏ వేళలో ఎక్కడ ఉన్నదో రెయిసుకొంటూ వుంటుంది. ఉపగ్రహప్రమాణ కక్ష్యలోని ఆ రాకెట్‌వుండే స్థానానికు చేరువగా "జెమిని—5"ను నడపటం జరుగుతుంది.

"జెమిని—5" భూమిని 36 వ పర్యాయం చుట్టివచ్చేసరికి 10 లక్షల మైళ్ళకు పైగా అంతరిక్షంలో అది పయనిస్తుంది. "జెమిని—5" రోదసీనౌకను శనివారంనాడు ప్రయోగించారు.

ఈ అంతరిక్షయాత్ర ఎంతకాలం కొనసాగుతుందో లేదని అనిశ్చితిలో రోజువారీ గడిచిన సమ్మెట, అంతా సవ్యంగా ఉన్నట్లు లేదంటూ కూపర్, కొనాడ్‌లు నిద్రించి విశ్రాంతిపొందడానికి యత్నిస్తున్నారు.

సుదీర్ఘకాలం కొనసాగనున్నదని ఈ యాత్రలో త్వరగానే అంతు నెందుకుందా వుండేందుకై మరికొంత విశ్రాంతి గైకొనవలసిందిగా కూపర్, కొనాడ్‌లకు అయన సలహా ఇచ్చారు.

—:o:—

జంటనగరాలలో రిక్షా డ్రైవర్ల సమ్మె విరమణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23 : తమ సమస్యలపరిష్కారాలను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేస్తేందుకు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో సుమారు 15 వేల మంది రిక్షా డ్రైవర్లు, రాష్ట్రవ్యాప్తంగా నేడు సమ్మె జరిపారు.

ఈ సమ్మె సాయంత్రానికి విరమించారు.

3 రంగాలలో 67 మంది పాక్ ముష్కరుల వధ

మెంధార్, రాజౌరీ రంగాలలో శత్రువుకు భారీనష్టం: మందుగుండు సామగ్రి కైవసం

న్యూఢిల్లీ, ఆగస్టు 23:

ఆగస్టు 22 వ తేదీన, కాశ్మీర్ పోరు విరమణ రేఖ వెంట మూడు రంగాలలో భారత భద్రతా దళాలు 67 మంది పాక్ సాయుధ దుండగులను హతమార్చినవని, నేటి మధ్యాహ్నం అందిన తాజా వార్తలవల్ల తెలుస్తున్నది

ఆగస్టు 5వ తేదీ నుంచి భారత భద్రతా దళాల చేతిలో వధింపబడిన పాక్ దుండగుల సంఖ్య ఇప్పటి 441కు పెరిగింది. (రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభలో 374 మంది వధించబడినట్లు చెప్పారు.) మరొక 400 మంది క్షతగాత్రులైనారని అచనా వేశారు.

కాశ్మీర్‌లోయలో ఆగస్టు 22న పెద్ద పెట్టు సంఘర్షణ లేమీ జరగలేదు. అయితే జమ్మూ, కాశ్మీర్‌లోని రెండు దక్షిణ ప్రాంతాలలో పాక్ మూకల సంచలనం కొంత కనిపించింది. పోరు విరమణ రేఖ వెంట, అడపా దడపా కాల్పులు జరగటం నిత్య కృత్యమై పోయింది.

పాక్ సైనికులు మెంధార్ రంగంలో పోరు విరమణ రేఖను దాటివచ్చి మన చౌకీలపై, శతఘ్నులతో, లేదక రకం సరకులపాలుతో, ఫిరంగులతోనూ దాడి జరిపారు. భారత భద్రతా దళాలు ఉవ్వలంగా ఎదురు కాల్పులు

(మిగతా 5 వ పేజీలో)

ప్రజల తోడ్పాటుతో పాక్ మూకల నిర్మూలన

—సాదిక్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : పాకిస్తానీ మందేశంపైకి ఉసిగొల్పిన ముష్కరులను ప్రజల సంకల్పబలం, తోడ్పాటులతో, నిర్దాక్షిణ్యంగా, శీఘ్రంగా తుదముట్టించగలమని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్ సాదిక్ ఉద్ఘాటించారు.

"ఒక్క పాక్ ముష్కరుడు కూడా, పాకిస్తాన్ తిరిగి వెళ్లకుండా చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాం. లొంగిపోవటమో, నాశం కావటమో వేర్పురోదని వారికి స్పష్టపరిచేశాం." అన్నారాయన.

"స్నేహ హస్తాన్ని అందించాలని మనం కోరుకుంటున్నాం. అయితే అత్మగౌరవం గల జాతిగా, మన దేశపు ప్రయోజనాలకు విఘ్నం రావివ్వము. మన ప్రధాని పుష్పం చేసినట్లు బలప్రదర్శనాన్ని

(మిగతా 5 వ పేజీలో)

'శాస్త్రి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు వృథా'

లోక్‌సభలో విశ్వాసరాహిత్య తీర్మానాన్ని పతిపాదిస్తూ శ్రీ మసానీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభలో నేడు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ పీలూ మసానీ ప్రతిపాదిస్తూ, కాంగ్రెస్ గుత్తాధికారం దేశానికి శాపమనీ, ఈ అధికారం నశించాలనీ అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై శ్రీ మసానీ తమ విమర్శను కేంద్రీకరించారు. ఆయన ఆర్థిక విధానాలు "జాబకము, బాంధికము" అయినవని శ్రీ మసానీ అభివర్ణించారు.

వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆరు మాసాలలోనే రెండవ బడ్జెట్‌ను ప్రతిపాదించినందుకు ఆర్థికమంత్రిని శ్రీ మసానీ విమర్శిస్తూ, "ప్రతి ఆరుమాసాలకూ ఒకమారు మన దబ్బుకు యిరాంటి దాంధికుంచేత అలుకు వేయిస్తారా?" అని ప్రశ్నించారు.

వార్షికబడ్జెట్ మాదిరిగానే రెండవ బడ్జెట్‌కూడా ద్రవ్యోల్బణం దాటిస్తుందంటూ, దీనిలో తలపెట్టిన పన్నులవల్ల ధరలు పెరుగుదల కొనసాగుతుందన్నారు.

ప్రణాళికకు కొంత శంపు యివ్వాలంటూ, ఇప్పుడు తలపెట్టిన చతుర్థప్రణాళికను పార్లమెంటు ఆమోదించేక్షణంలో దేశం సర్వనాశనం కానుందని హెచ్చరించారు.

కొత్త ప్రభుత్వం, కొత్త ప్రధాని ఎలా పనులు నివిధంగా ఉంటారో, ఏమి చేయగలరో కొంతకాలంపాటు వేచి పరిశీలించడం సమంజసం కాబట్టి, గత సువర్పరం ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి కొత్తప్రభుత్వం ఏర్పడ్డానికి ఎవ్వినప్పుడు, ఈ ప్రభుత్వంపై రేత్సుకు ఉపసిస్తే అప్పుడు చెప్పలేదని శ్రీ మసానీ అన్నారు.

శ్రీ శాస్త్రి హయాంలో చేసిన ప్రకటనలు అయన ప్రభుత్వం కొత్తసంస్థాలు త్రోక్కగలదన్న ఆశను రేకెత్తించాయనీ, కాని కొత్తప్రభుత్వపు హయాంలో 12 నెలలు పరిపాలనా అనుభవాన్ని ఎంతో ఆసంతృప్తిని కలిగించిందనీ అయన చెప్పారు. ప్రధాన మంత్రి వెల్లడించిన భావాలు ఏదోవిధంగా ప్రభుత్వ విధానాలు కాలేవన్నారు.

శ్రీ మసానీ ప్రారంభంలో అంతర్జాతీయ సంబంధాలను ప్రస్తావించి, నేటి పరిస్థితులలో పరిస్థితి ప్రభుత్వానికి కొన్ని సలహాలు నేర్పాలి వస్తాయి.

"సమ్యాన్యస్ట్ చైనా, పాకిస్తాన్ దేశాల నమస్త్వ ప్రజాస్వామ్యాలను ఎదుర్కొనేందుకు మనం ఎంతో కృషిచేయాలి కదాని. శ్రీ మసానీ అన్నారు.

శ్రీ శాస్త్రితో శ్రీ బౌల్స్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ నేడు ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని 40 నిముషాలపాటు సంభాషణలు జరిపారు.

అమెరికా వెళ్లివచ్చిన తర్వాత శ్రీ బవుల్స్ శ్రీ శాస్త్రిని కలుసుకోవటం ఇదే మొదటిసారి.

ధాన్యసేకరణ కార్యక్రమానికి అధికారుల దీక్ష ముఖ్యం

రాష్ట్ర సివిల్ సర్వీస్ సంఘ సమావేశంలో బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 23 :

ఇతర రాష్ట్రాలకు పంపుతామన్న ఆహార ధాన్యాలను పంపగలిగేందుకు, రాష్ట్రం అవసరాలను ఎదుర్కొగలిగేందుకు ప్రభుత్వ ధాన్య వ్యాపార సంస్థ సహాయంతో పెద్ద పెట్టున ధాన్యం సేకరించాలని ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు

ప్రభుత్వం తలపెట్టిన ఈ ధాన్యసేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు దీక్షగా కృషిచేయటం అవసరమని అయన పిలుపు చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని సహకార మార్కెటింగ్ సంఘాలు అమలుజరపటంకూడా ప్రభుత్వం ఆశిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే పెద్దపెట్టున ధాన్యసేకరణ కార్యక్రమాన్ని సహకార సంస్థలు నిర్వహించగలిగినంతమేర అయన సందేహాలు వ్యక్తం చేశారు.

హయత్‌నగర్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ (ఎగ్జిక్యూటివ్ శాఖ) వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయాలు వెల్లడించారు.

నాలుగవ ప్రణాళిక పెట్టుబడిలో కొత్త పెట్టుబడుల్లో తమ అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రణాళిక ప్రమాణాన్ని పరిమాణం తగ్గించి కొట్టాడి ప్రణాళికలు తెచ్చుకోవలసిరావటం అన్నారు. నాలుగవ ప్రణాళిక, మూడవ ప్రణాళిక అర్థమనే కొనసాగిస్తుందిరాబట్టి దని ప్రమాణం పెద్దదిగానే ఉండాలనీ, నాలుగవ ప్రణాళిక అంతానికైనా దేశం స్వయంపోషకతకై అధిక అభివృద్ధిని సాధించగల స్థితికి రావాలనీ కూడా అయన అన్నారు. "నాలుగవ ప్రణాళికను విజయవంతం చేయడానికి యావద్దేశం, కష్టకాలాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. రాష్ట్రాలు కొంతవరకూ పన్నులు పెంచటం తప్పనిసరికావచ్చు. పొదుపుద్వారాగాని, అదనపు పన్నులద్వారాగాని రాష్ట్రాలు విధిగా తమ సాధన పంపత్తిని అభివృద్ధిపరచుకోవలసి ఉంటుంది అని అయన వివరించారు.

పరిపాలనా వ్యవస్థ భర్తులో పొదుపు చేయవలసిందని అధికారులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

నాలుగవ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులు సంగతి ప్రస్తావించి, కేంద్రప్రభుత్వానికి ఆ కమీషన్ ఏమి సిఫార్సుచేసిందో తమకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. అంటే పత్రికలలో వచ్చిన సూచనలనుబట్టి చూస్తే ఆ సిఫార్సులు పెద్ద రంగాలవలు అమ



అమెరికా ప్రయోగించిన వ్యోమనౌక 'జెమిని-5'

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 23

పరంధాం పం	29.75
ముగింపు పం	29.75

దక్షిణరైల్వే - విజయవాడ డివిజన్

టెండరు నోటీసు నెం 101

దిగువ తెలిపిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడ వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని యొక్క పేరు	పనియొక్క సుమారు విలువ	వెళ్లించవలసిన ధరావత్తు సొమ్ము
		రు.	రు.
1.	విజయవాడ డివిజన్ కాకినాడటవున్—స్టేషన్ ప్లాట్‌ఫారముమీది లెట్రీనులకు ఫ్లష్‌అవుట్ యేర్పాట్లు చేయుట.	12720	318
2.	విజయవాడ డివిజన్ లలుకు — కాకినాడ ఓవర్‌బ్రిడ్జి నిర్మించుటకు ఉక్కు ట్రేము తయారుచేసి, బిగించి, సన్నయిచేయు పనులు.	15600	390
3.	విజయవాడ డివిజన్—నాగార్జునసాగర్ కాల్వల క్రాసింగులకై, వరవరావుపేట స్టేషన్ నందు 1½" మరియు ¾" గ్రనైట్ కంకర మరియు ముతక యేటి యిసుక సప్లయి చేయుట.	40720	1018
4.	విజయవాడ డివిజన్ కాకినాడపోర్టు—అదనపు మలుపు వసతులు కలిగించుట.	127240	3181
5.	విజయవాడ డివిజన్—దొనకొండ — తాడేపల్లి సెక్షన్‌మీద — దొనకొండ — కురుచేడు స్టేషనుల మధ్య కంకర ఎత్తు పెంచుట కున్ను, రైల్వేలైను పొడుగున కంకర కొరత భర్తీచేయుటకు 1" మరియు ½" గుండ్రని గ్రనైట్‌రాతి కంకర 41[illegible]/6 నుండి 425/0 మైళ్ల మధ్య రైల్వేలైను పొడుగునా సప్లయి చేయుట.	89560	2239
6.	విజయవాడ డివిజన్ — దొనకొండ—తాడేపల్లి సెక్షన్‌పందరి పొట్టుపాడు మరియు గుండ్లకమ్మ స్టేషనుల మధ్య రాతికంకర యెత్తు పెంచుటకున్ను, 425/0 నుండి 434/6 మైళ్ల మధ్యగల రాతికంకర కొరత భర్తీ చేయుటకు 1" మరియు ½" గుండ్రని గ్రనైట్‌రాతి కంకర రైల్వేలైను పొడుగునా సప్లయి చేయుట.	178080	4497
7.	విజయవాడ డివిజన్—దొనకొండ—తాడేపల్లి సెక్షన్ గుండ్లకమ్మ మరియు వినుకొండ స్టేషనుల మధ్య రాతికంకర యెత్తుచేయుటకున్ను, 434/6 మైలునుండి 442/12 మైలు వరకు కంకర కొరత భర్తీచేయుటకున్ను, 1" మరియు ½" గుండ్రని గ్రనైట్‌రాతి కంకర రైల్వేలైను పొడుగునా సప్లయి చేయుట.	172080	4302
8.	విజయవాడ డివిజన్— దొనకొండ — తాడేపల్లి సెక్షన్—మీదగల వినుకొండ మరియు వేల్పూరురోడ్ స్టేషనుల మధ్యగల రాతికంకర యెత్తు పెంచుటకున్ను, 442/12 మైలునుండి 451/6 మైలు వరకుగల రాతికంకర కొరత భర్తీచేయుటకున్ను, 1" మరియు ½" గుండ్రని రాతికంకర సప్లయి చేయుట.	156720	3918
9.	విజయవాడ డివిజన్ — దొనకొండ—తాడేపల్లి సెక్షన్‌మీది వేల్పూరురోడ్ మరియు మునుమాక స్టేషనుల మధ్యగల రాతి కంకర యెత్తు చేయుటకున్ను, 451/6 మైలు నుండి 460/12 మైలువరకుగల రాతి కంకర కొరత భర్తీ చేయుటకున్ను, 1" మరియు ½" గుండ్రని గ్రనైట్ రాతి కంకర సప్లయి చేయుట.	165080	4127
10.	విజయవాడ డివిజన్ — దొనకొండ—తాడేపల్లి సెక్షన్‌మీది మునుమాక మరియు వరవరావుపేట స్టేషనుల మధ్యగల రాతి కంకర యెత్తు చేయుటకున్ను, 460/12 మైలు నుండి 465/12 మైలు వరకుగల రాతి కంకర కొరతను భర్తీ చేయుటకున్ను, 1" మరియు ½" గుండ్రని రాతికంకర సప్లయి చేయుట.	95680	2467
11.	విజయవాడ డివిజన్ — దొనకొండ—తాడేపల్లి సెక్షన్‌మీది వరవరావుపేట మరియు పడురుపాడు స్టేషనుల మధ్యగల రాతి కంకర యెత్తు చేయుటకున్ను, 465/12 మైలు నుండి 474/0 మైలు వరకుగల రాతి కంకర కొరత భర్తీచేయుటకు 1" మరియు 1½" గుండ్రని గ్రనైట్‌రాతి కంకర సప్లయి చేయుట.	169560	4239
12.	విజయవాడ డివిజన్—దొనకొండ — తాడేపల్లి సెక్షన్‌మీద సాతులూరు మరియు పిరంగిపురం స్టేషనుల మధ్యగల రాతికంకర యెత్తు చేయుటకున్ను, 474/0 మైలు నుండి 480/18 మైలువరకుగల రాతి కంకర కొరత భర్తీచేయుటకు 1" మరియు 1½" గ్రనైట్‌రాతి కంకర రైల్వేలైను పొడుగునా సప్లయి చేయుటకున్ను.	110520	2763
13.	విజయవాడ డివిజన్ — దొనకొండ— తాడేపల్లి సెక్షన్‌మీది పిరంగిపురం మరియు పేరిచర్ల స్టేషనుల మధ్య రాతికంకర యెత్తుచేయుటకున్నూ, 480/18 మైలు నుండి 486/18 మైలువరకుగల రాతి కంకర కొరత భర్తీ చేయుటకై 1" మరియు ½" గ్రనైట్ రాతికంకర రైల్వేలైను పొడుగునా సప్లయి చేయుట.	93160	2329
14.	విజయవాడ డివిజన్ — దొనకొండ — తాడేపల్లి సెక్షన్‌మీదగల పేరిచర్ల మరియు గుంటూరు స్టేషనుల మధ్యగల రాతి కంకర యెత్తు చేయుటకున్ను, 486/18 మైలు నుండి 494/0 మైలు వరకుగల రాతి కంకర కొరత భర్తీ చేయుటకు లైను పొడుగునా 1" మరియు ½" కంకర సప్లయి చేయుట.	56640	3916
15.	విజయవాడ డివిజన్ విజయవాడ స్టేషన్ యార్డు క్రాసింగులకు, పాయింట్ల కావలసిన 1" లేదా గ్రనైట్ రాతి కంకర సప్లయి చేయుట.	174920	4373
16.	విజయవాడ డివిజన్- విజయవాడ స్టేషన్ యార్డులో రాతికంకర కొరత భర్తీచేయుటకు ½ మరియు 2" గుండ్రని గ్రనైట్‌రాళ్ల కంకర సప్లయి చేయుట.	112240	2806

16 అయిటమ్లు మాత్రము

గమనిక - 1 నుండి 3 కు 4 నుండి 16 కు

1. టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ: 8—9—65 మ. 3 గం. 16—9—65 మ. 3 గం.
2. డివిజనల్ మెకానికల్ ఇంజినీరు, దక్షిణ రైల్వే, విజయవాడ లేక చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసువారికి ఎన్నెస్టు సొమ్ము చెల్లించుటకు ఆఖరుతేదీ: 9—9—65 మ. 12 గం. 17—9—65 మ. 12 గం.
3. టెండర్లు అందుకొనుట ఆఖరుతేదీ: 10 9—65 మ. 3 గం. 18—9—65 మ. 3 గం.
4. టెండర్లు తెరువబడు తేదీ: 10 9—65 మ. 3—30 గం. 18—9—65 మ. 3—30 గం.

పరిచేలకు తెగుళ్ళు

కోనసీమలో పరిస్థితి

("స్వకీయ విలేఖరి")

అంబాజీపేట, ఆగస్టు 21—ఈ ఏడు తొలకరి ప్రారంభమైన తరువాత వర్షాలు పడని ఫలితంగా, కోనసీమలో చాలా ప్రాంతాలలో నాట్లు నిలిచిపోయాయి. పూడ్చిన చోట్ల, వర్షంలేకపోవడంవలన, చేలకు మండి పురుగు, మాగుడు తెగులు పట్టడం ద్వారా పరిదుబ్బులు కుళ్ళిపోతున్నాయి.

విపరీతంగా కాస్తున్న ఎండలకు చేలలో నీరు ఉండటంలేదు. చేలు అన్నీ ఎండిపోతున్నాయి. పంటకాలువలకు ఇరువైపులాగల చేలుమాత్రం విగారింపుగా ఉన్నాయి. కాలువల చివరి భూములకు నీరు అందటమే లేదు. ఆగస్టు నెలలో గోదావరి ఆవకట్టు కలువులు ఏటా పడి ఉండేవి. ఈ ఏడాది గోదావరిలో నీరులేని ఫలితంగా, ఆవకట్టు తలవులను ఎత్తి ఉంచారు. పూడ్చిన చేలపై పరియైన వర్షం పడని కారణాన, పంటలరాలు బది మాటికి 50 వంతులు తగ్గుతుందని రైతులు చెపుతున్నారు.

వరదలు, రాకపోవటంవలన, వర్షాలు లేకపోవటంవలన, లంక పైరులు కూడ నష్టపోయే ప్రమాదముంది. వాతావరణంలో మార్పుమాత్రం లేదు. పగలంతా భరించరాని వేడిమితో కూడిన ఎండ, రాత్రి ఉక్కపోతతో ప్రజలు సతమవుతున్నారు. రైతుల స్థితి చెప్పనక్కర్లేదు. (స్వ.వి.)

—:o:—

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్‌కు ఏకగ్రీవ ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 22—ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్‌కు శ్రీ ఎం. గోవిందాచారి అధ్యక్షులుగాను, శ్రీ ఆరాధ్యుల అప్పారావు ప్రధాన కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీయుతులు ఎన్. వీరాచారి, డి. ఎస్. అప్పారావు, ఎస్. జె. సి. భట్టాచార్య, ఎస్. కె. సుబ్బరామప్ప, అనమూరి గోపయ్య ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎన్. ఎస్. శేఖర్ అర్గనైజింగు కార్యదర్శిగాను, శ్రీయుతులు చింతాజి దాలయ్య, పి. వి. పెచ్. అబ్దుల్‌లతీఫ్ బాబా, ఎస్., ఎల్. కాంతం సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీ వెంచర్ల విశ్వనాథాచారి కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రతి జిల్లా నుండి ఇద్దరుసభ్యులతో కార్యవర్గాన్ని నిర్మాణం చేయటానికి శ్రీయుతులు ఎన్. వీరాచారి, డి. ఎస్. ప్రకాశరావు మరి ముగ్గురుతో కూడిన సారథ్య సంఘం వెలకొల్పటానికి, ప్రదేశ్ స్థాయిలో ఒక జనరల్ కౌన్సిల్ నిర్మాణానికి కార్యవర్గానికి అధికారమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

అఖిలభారత స్వర్ణకార సమ్మేళన్ ఆదేశాను సారం ప్రతి ప్రాంతంలోను విదుపన దినోత్సవం జరపాలని తీర్మానించారు. ఢిల్లీలో జరగబోయే సత్యాగ్రహ పోరాట విధికి ఏరినా విరాళమివ్వాలని విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 14 జిల్లాలనుండి సుమారు 200 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభకు విచ్చేశారు. శ్రీ మురమళ్ల వరసింహారావు మయసభ—దుర్యోధన ఏకపాత్రాభినయంచేశారు. విజయవాడ పట్టణ సంఘ అధ్యక్షులు శ్రీ జె. విశ్వనాథాచారి వందన సమర్పణ చేశారు.

* * క్రీడారంగం * *

మద్రాసు ఫుట్‌బాల్ పోటీలు :

ఫైనల్స్‌లో ఆంధ్రపై సి. ఐ. ఎల్. విజయం

మద్రాసు, ఆగస్టు 23

మద్రాసు ఫుట్ బాల్ సంఘం షీల్డుకోసం ఇక్కడ నిన్న జరిగిన ఫుట్ బాల్ పోటీల ఫైనల్స్‌లో బెంగుళూరు ఎలక్ట్రికల్స్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం జట్టు ఆంధ్ర ఫుట్ బాల్ సంఘం జట్టును 5-0 గోలులతో ఓడించింది.

సి. ఐ. ఎల్. జట్టులోని కన్నన్ ఒక్కడే హైదరాబాద్‌లోగాని, ఉత్తరమండలంజట్టులో బొంబాయిలోగాని ఆడుతుంది.

మరొక గ్రూప్‌లో తూర్పు, కేంద్ర మండలాల జట్లమధ్య కలకత్తాలో సెమీ ఫైనల్స్ జరుగుతాయి.

ఫైనల్‌పోటీ మద్రాసులో వుంటుంది. తేదీలను తర్వాత ప్రకటిస్తారు.

ఈత ఛాంపియన్‌షిప్‌లో అమెరికాకు స్వర్ణ పతకం

బుడాపెస్ట్, ఆగస్టు 23 : ఇక్కడ జరుగుతున్న ప్రపంచ విశ్వవిద్యాలయ విద్యార్థుల ఈతపందేలలో 200 మీటర్ల దూరం ఈతలో అమెరికాకుచెందిన కార్ల్ రోలీకి స్వర్ణపతకం, బచ్‌రికర్ (అమెరికా)కు రజత పతకం, వాలెంటిన్‌కుజ్మిన్ (రష్యా)కు కాంస్య పతకం లభించాయి.

క్రికెట్ సంఘాల ద్వారానే క్రికెట్ పోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : అఖిల భారత స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలను ఆ యా ప్రాంతాలలోని క్రికెట్ సంఘాలద్వారానే నిర్వహించాలని క్రికెట్‌కంట్రోల్‌బోర్డు నిర్ణయించింది.

టాంజానియా టెన్నిస్ పోటీలలో భారతీయుల గెలుపు

దారెస్సలాం, ఆగస్టు 23 : టాంజానియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న నలుగురు భారతీయ ఆటగాండ్రు విన్న జరిగిన ఆటలలో గెలిచారు.

మొదటిరవుండ్‌లో ఎస్. మినోత్రా (కలకత్తా), ఇ. గార్జిసీ (దారెస్సలాం)పు 6—1, 6—3 గేములతోను, ఎస్. బలరాం(న్యూఢిల్లీ) ఎస్. మోహన్(కలకత్తా)ను 7—5, 4—6, 6—2 గేములతోను, కె. భూపతి(మద్రాస్) పి. జాజి (టాంజానియా)ను 6—0, 6—4 గేములతోను, వి. ధవన్ (కలకత్తా) జె. జి. రిచర్డ్‌సన్ (టాంజానియా)ను 6—3, 6—0 గేములతోను వోడించారు.

మూడవ టెస్టులో పాల్గొనే ఇంగ్లండు జట్టు

లండన్, ఆగస్టు 23 : దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌ల మధ్య రేపు గురువారం నుంచి జరిగే మూడవ క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ తరపున ఈ క్రిందివారు పాల్గొంటారు. మైక్ స్మిత్(కెప్టెన్), బాబ్ బార్బర్, ఎరిక్ పీటర్ సెల్, కెన్ బారింగ్టన్, కోలిన్ క్రాడ్, పీటర్ పార్‌ఫిట్, జిమ్ పార్క్స్, టిట్మస్, డేవిడ్ అలెన్, డేవిడ్ బ్రవున్, కార్ట్‌రైట్, బ్రియాన్ స్టాథమ్.

జపాన్‌పై ఫార్మోజా గెలుపు

కౌలాలంపూర్, ఆగస్టు 23 : మెర్డేకా ఫుట్‌బాల్ పోటీల సెమీఫైనల్స్‌లో ఫార్మోజా జట్టు నిన్న జపాన్‌ను 5—0 గోలులతో వోడించింది.

బొంబాయి ప్రత్యర్థి పటౌడీ నవాబు కెప్టెన్

న్యూఢిల్లీ, ఆగస్టు 22: జి. ఆర్. ఇరానీ కప్ క్రికెట్ వార్షిక పోటీలో జాతీయ ఛాంపియన్లు— బొంబాయితో ఆడే ప్రత్యర్థి పక్షానికి భారత టెస్ట్ కెప్టెన్ అయిన పటౌడీ నవాబు నాయకత్వం వహిస్తున్నారు.

ఈ పోటీ సెప్టెంబరు 18 నుండి 21 వరకు మదరాసులో జరుగుతుంది.

భారత క్రికెట్ కంట్రోలు బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. చిన్నస్వామి నిన్న యిక్కడ ఒక ప్రకటన చేస్తూ యీ ఆటకు పటౌడీ నవాబు రావటానికి వీలుపడకపోతే, 12 వ మనిషిగా పాల్గొన్న ఢిల్లీ ఆటగాడు రమేష్ సక్సేనా ఆడతాడని తెలియజేశారు.

జట్టులో యీ క్రింది ఆటగాళ్లు ఉంటారు.

పటౌడీనవాబు (కెప్టెన్) పి. జి. బోర్డే (వైస్ కెప్టెన్), బి. కె. కుందరన్ (వికెట్ కీపర్) ఎం. ఎల్. జైసింహ, పి. సి. పొద్దార్. ఎస్. వెంకటరాఘవన్, ఐ. సుబ్రహ్మణ్యం, బి. ఎస్. చంద్రశేఖర్, హనుమంత్‌సింగ్, ఆర్, ఎస్. సూర్తి, సరీం దురానీ.

12 వ మనిషి: రమేష్ సక్సేనా.

రిజర్వులు: అంబర్‌రాయ్, సి. కె. బెల్లియప్ప, ఖోస్లా.

రంజీ పోటీ రెండు మాసాల ముందుగా ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: రంజీ ట్రాఫీ జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలను రెండు మాసాలు ముందుగా—అక్టోబరు నుంచి ఆగస్టు— ఏర్పాటు చేస్తూ, భారత క్రికెట్ కంట్రోలుబోర్డు, నిబంధనలకు ఒక సవరణను ఆమోదించింది.

రాష్ట్ర వార్తలు

పాలకొల్లులో బాలలకు చిత్రలేఖనం పోటీలు

బహుమతుల ప్రదానం

పాలకొల్లు, ఆగస్టు 22 : స్థానిక ఆంధ్రఆర్ట్స్‌గిల్డ్‌వారు ఈ నెల 15వ తేదీన పశ్చిమ గోదావరిజిల్లాలోని బాలలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 5 నుంచి 8 ఏండ్లు, 9 నుంచి 12 ఏండ్లు, 13 నుంచి 16 ఏండ్లు వారికి మూడు వర్గాలుగా పోటీలు నిర్వహించారు. 100 మంది బాలలు పాల్గొన్నారు. డా. ఎ. పి. గోపాలం జాతీయపతాకం ఆవిష్కరించారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు గిల్డ్ అధ్యక్షులు శ్రీ బి. కరుణారావు అధ్యక్షతవహించారు. నర్సాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. సుబ్బరామయ్య ప్రారంభోత్సవంచేశారు. సర్వశ్రీ బి. వి. రాజగుప్త, బి. వి. నరసింహారావు, ఎస్. ఎల్. నరసింహం, శ్రీమతి ఎస్. కమలాంబగారలు ప్రసంగించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ జగదీష్‌మిత్తల్ స్లైడ్‌లతో ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

డాక్టర్ ఎ.పి. గోపాలం బహుమతి ప్రదానం చేశారు. వి. గంగయ్యగుప్త (5—8 ఏండ్ల మధ్యవారిలో)కు ప్రథమ బహుమతి, కాలు మూరి లక్ష్మి, టి. సూర్యారావు (13—16 ఏండ్ల మధ్య వారిలో)కు ద్వితీయ బహుమతి, పి. మధాకర్ (9—12 ఏండ్ల మధ్యవారిలో) వెండికప్పు గెలుచుకున్నారు. మరొక 20 మందికి పతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చారు. మెసర్స్ బోడిపెట్టి సోదరుల సన్స్‌వారు 4 ప్రత్యేక బహుమతులు ఇచ్చారు. కార్యదర్శి శ్రీ ఇ. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

అమరావతిలో ఎన్. జి. ఓ ల సంఘం

అమరావతి, ఆగస్టు 22 : ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఒ.ల సంఘం స్థానిక శాఖకు ఈ నెల 15 వ తేదీన ఇక్కడ జిల్లా ఎన్.జి.ఒ.ల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి ప్రారంభోత్సవంచేశారు. అనంతరం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సర్వశ్రీ కె. ఆక్కేశ్వరరావు (అధ్యక్షుడు) ఎ. ఎస్. రామకృష్ణ (ఉపాధ్యక్షుడు) కల్లూరు సుందరరామశర్మ (కార్యదర్శి). సంగేటి మబ్బారావు (కోశాధికారి) కె. కోటిరెడ్డి, ఎస్. జనార్దనరావు, కె. పిచ్చిరెడ్డి, ఎస్. పి చ్చ య్య, డా. ఎం.రామానుజదాసు, జె. వి. శేషగిరిరావు (సభ్యులు).

సాయంత్రం శ్రీ ఎస్. ఆంజనేయులు నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సి. ధర్మారావు, కె. సుబ్బరామయ్య, డా. ఎం. శేషగిరిరావు, డా.ఎం. రామానుజదాసు జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి ప్రసంగించారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పసుపులేటి లక్ష్మీనరసింహారావు సంఘానికి సహాయ సహకారములు వాగ్దానంచేశారు. కార్యదర్శి శ్రీ కల్లూరు సుందరరామశర్మ వందనసమర్పణ చేశారు.

గాదరాడలో అంబర్ చర్కా కేంద్ర ప్రారంభోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 22 :

ఈ నెల 14 వ తేదీన రాజమండ్రి తాలూకా కోరుకొండ సమితి లోని గాదరాడ గ్రామంలో శ్రీ గొట్టుముక్కలవీరనరసింహారాజు(సర్పంచ్) అధ్యక్షతన అంబర్ చరఖాసెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. అంబర్‌చరఖాను శ్రీ కస్తూరి నరసింహారావు ప్రారంభించిరి. పిమ్మట డా. శ్రీ పెద్దింటి సీతారామభార్గవా సభను ప్రారంభించారు. పిమ్మట జాతీయకవి శ్రీపాదవేంకటసామయాజులు, శ్రీ ఎన్. రంగారావు, ఎం. ఎస్. శర్మ (పి. సి. మేనేజరు సీతానగరం) ప్రభృతులు చరఖా ఉపయోగములను గురించి మా ట్లాడిరి. (స్వ. వి.)

బందరు మునిసిపల్ ఎన్నికలకు సన్నాహాలు

బందరు, ఆగస్టు 22: ఎన్నికల కార్యక్రమం ఏ నిముషంలోనైనా రాగలదనే భావంతో స్థానిక పురపాలక అధికారులు చురుకుగా ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలలో వివిధ దశలకు ఈ క్రింది విధంగా తేదీలు ఉండవచ్చునని భావించబడుతున్నది.

ఓటర్ల జాబితాల ప్రచురణ ఆగస్టు 24 వ తేదీ. ఎన్నికల తేదీ ప్రకటన 28వతేదీ. బహుశా సెప్టెంబర్ 4 వ తేదీన నామినేషనులు దాఖలు చేయడం 28 వ తేదీన ఎన్నికలు జరగగలవని తెలుస్తున్నది. (స్వ. వి)

బందరులో సారస్వత సభ

బందరు, ఆగస్టు 21: స్థానిక హిందూ కళాశాల హైయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థి సంఘ సారస్వత శాఖ యాజమాన్యమున శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కుందుర్తి వెంకటనరసయ్య పాకయాజి ప్రసంగించారు. శ్రీ ఎ. యస్. అవధాని ఉపన్యాసకులను పరిచయం చేస్తూ శ్రీ పాకయాజి కథా సంకీర్తన పద్ధతికి మూల పురుషులు అని అన్నారు.

శ్రీ పాకయాజి వివిధ విషయాలపై ప్రసంగించి విద్యార్థులకు హృదయంగమముగా ధర్మోపదేశంగావించి ఆశీర్వదించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

మొవ్వసమితి సాధించిన ప్రగతి

పంచాయతీరాజ్ శాఖ అదనపు కార్యదర్శి ప్రశంస

మొవ్వ, ఆగస్టు 22: కృష్ణాజిల్లామొవ్వ పంచాయతీ సమితిలో ఈ నెల 11, 12 తేదీలలో ప్రభుత్వపు పంచాయతీరాజ్య శాఖ అదనపు కార్యదర్శి శ్రీ బి. యల్. పోట్టు పర్యటించారు. సమితిలోని దేవరకోట, పెద్దగుడ్డ గ్రామాల సందర్శన అనంతరము 12 వ తేదీన మొవ్వ సమితి కార్యాలయాన్ని సందర్శించారు. సమితి సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశములో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన పస్తారణాధికారులు వద్దనుండి సమితిలో జరిగిన కృషి వివరములు సేకరించిన పిదప, జరిగిన అభివృద్ధిని ప్రశంసించారు. సమితి అధ్యక్షులు శ్రీ తాతా వెంకటస్వామి, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వెమ్మాని నారాయణ కార్యదర్శికి, సమితిలో సాధించిన ఆయా అభివృద్ధి పనులను వివరిస్తూ, ఒకటి, రెండు గ్రామములు మినహా అన్ని గ్రామములందు సమితి సహకారముతో నిర్వహింపబడిన పథకాలున్నాయన్నారు.

కార్యదర్శివెంట కృష్ణాజిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ కృష్ణారావు వున్నారు. తరువాత కార్యదర్శి కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర నాట్య కళాశాలను సందర్శించారు. సమితి అధ్యక్షులు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు యస్. ఇ. ఒ. శ్రీ బి. ఆర్జర్‌పాల్, శ్రీ బచ్చిరెడ్డి సర్పంచ్ శ్రీ దేవీపూడి చినవెంకటసుబ్బయ్య, సర్పంచ్ శ్రీ తుమ్మల వెంకటరత్నంగారలు ఆయన వెంట ఉన్నారు.

ఖమ్మం జిల్లా స్కౌట్స్, గైడ్స్ సంఘం కార్యవర్గం

ఖమ్మం, ఆగస్టు 22 : ఖమ్మంజిల్లా భారత్ స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ పి.ఎస్. కృష్ణన్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి సమర్పించిన వార్షిక నివేదికను ఆమోదించారు. 1965—66 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సర్వశ్రీ పి.ఎస్. కృష్ణన్ (అధ్యక్షుడు) జె. వెంకటరావు, జి. గురువాదరావు, ఆర్. ప్రసాద్‌రావు, శ్రీయుతులు శాంతకృష్ణన్, ప్రయాగ్‌బాయి, శ్రీమతి జి.ఉపేంద్రరెడ్డి (ఉపాధ్యక్షులు) శ్రీవి.రవీంద్రనాథం(వైస్మెన్) శ్రీ బి.ఎస్. శర్మ (కార్యదర్శి) శ్రీ పెచ్.వి. శర్మ (కోశాధికారి) శ్రీ ఎం. రవీంద్రనాథం (జిల్లా స్కౌట్స్ కమిషనర్) శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (జిల్లా గైడ్స్, కమిషనర్)

పాలకొల్లు టెలిఫోను రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గం

పాలకొల్లు, ఆగస్టు 22 : పాలకొల్లు టెలిఫోన్ రిక్రియేషన్ క్లబ్ 3వ వార్షికోత్సవం ఈ నెల 15వ తేదీన శ్రీ వి. సోమసర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ ఎం.బి. చిన్నప్పరెడ్డి ఆటలలో నెగ్గిన వారికి బహుమతి ప్రదానం చేశారు. 1965—66 సంవత్సరానికి ఈ క్రింది కార్యనిర్వాహకవర్గం ఎన్నికైనది.

సర్వశ్రీ వి. సోమసర్వేశ్వరరావు (అధ్యక్షుడు) ఎం.ఎస్. హరి (ఉపాధ్యక్షుడు) టి. రామస్వామి (కార్యదర్శి) కె.పి. మాధ్యనారాయణ, (సహాయ కార్యదర్శి(ఎం. అప్పారావు (కోశాధికారి) పి. వీరరాజు (సహాయ కోశాధికారి) ఇ. భీమయ్య (ఆడిటర్) పి. వెంకన్న టి. దక్షిణామూర్తి, జి.ఎస్.ఎల్. మోహనరావు, పి.వి. సుబ్బారావు, జి ఎస్. మూర్తి (కార్యవర్గ సభ్యులు), మాజీ కార్యదర్శి శ్రీ ఎ.వి.ఎ రామం వందన సమర్పణ చేశారు.

రేపల్లె తాలూకా గీత కార్మికుల సాధకబాధకాలు

రేపల్లె, ఆగస్టు 22 : రేపల్లె తాలూకా నీరా తాటిబెల్లం గీత కార్మికుల మహాసభ శ్రీ కేసన రామస్వామి అధ్యక్షతన జరిగింది. లీపికల్లు గీతలో కార్మికులు ఎదుర్కొనుచున్న కష్టనష్టములను గూర్చి వివరించిరి. నిడదవోలులో రాష్ట్ర తాటిబెల్లం సంఘాల పరిషత్తుకు రేపల్లెతాలూకా ప్రతినిధిని పంపుటకు నిర్ణయించిరి. తాలూకా గీత కార్మికుల యోగక్షేమముల అభివృద్ధి నిమిత్తం దిగువ వారితో ఒక కమిటీని వేసిరి. శ్రీ బెల్లంకొండ రామస్వామి, మురల వెంకటేశ్వర్లు, విరకాల పరంధామయ్య, ఉయ్యూరు అదెయ్య, లచ్చి బసవ పున్నయ్య ప్రభృతులు.

ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి సంఘం కార్యవర్గం

బందరు, ఆగస్టు 19 : ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

సర్వశ్రీ జి.వి.ఎస్.ఎన్.ప్రసాద్(అధ్యక్షులు), ఎస్. ఆంజనేయమూర్తి (ఉపాధ్యక్షులు), సయ్యద్ మస్తాన్ (కార్యదర్శి), బి. సుబ్బారెడ్డి (సంయుక్త కార్యదర్శి స్త్రీల ప్రతినిధిగా వి.ఎల్ సుశీల (స్వ.వి.)

అమలాపురం కళాశాల సంక్షేమ సంఘం సమావేశం

అమలాపురం, ఆగస్టు 22 : స్థానిక కళాశాల పంక్షేమ సంఘం సమావేశము ఇటీవల శ్రీ జి.వి. సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థుల కార్యక్రమాలలో మంచి బోధనకూడా ప్రవేశపెట్టాలని పాలకవర్గానికి విజ్ఞప్తిచేశారు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీ కె.వి.సి. సుబ్బరాజు కృషిని సమావేశంలో శ్లాఘించారు. (స్వ.వి.)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు
ఉ॥ 7: మ॥ 1.50: సా॥ [illegible]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9.

బుధవారం: ఆగస్టు 25

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ఆర్. కనకమ్మ 7.30 కె. ఆర్. సుబ్రహ్మణ్యం 7.45 తుమ్రీ 8.00 వీణ 11.45 పాట శాలలకు.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 బాలసమాజం 1.35 ఈమూవీపు పాట 1.40 చిత్రపటాసే 2.20 రమూలసీ బాయ్.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.00 పద్యపఠనం 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయక విషయాలు 7.15 విశేషాలు 7.30 చిత్రమీమ 7.45 కాలచక్రం 8.00 నాటక8.30 ప్రసంగం(హిందీ) 8.45 సుగం సంగీత్ 9.45 అహల్యాబాయి 10.15 సమర్ 10.35 ప్రసార సమాప్తి

హైదరాబాద్ -బి

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరకు 8.00 ఎ వరకు 11.45 క్లాసిక్.

మ. 12.30 ఎ వరకు 2.01 కె. ఆర్. సుబ్రహ్మణ్యం.

సా. 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 9.15 మెట్టుకోలగ్గ వార్తలు 10.15 వీణ 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీతజ్ఞాన 7.45 వయోలిన్, వీణ: 8.30 హైదరాబాద్‌వరకు.

"తిరిగి యుద్ధ విరమణ శ్రేణి ఏర్పాటుకు తీవ్రచర్యలు అవసరం"

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ విజ్ఞప్తి: చర్చలవల్ల సమస్య తేలదని ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 23:

భారత దేశం భద్రతకు, రక్షణకు తగిన విధంగా, యుద్ధ విరమణ శ్రేణిని తిరిగి ఏర్పాటు చేయడానికి 'ఖచ్చితమైన, దృఢమైన చర్యలను' తీసుకోవాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ విజ్ఞప్తి చేశారు

జాతీయ రక్షణకు సంబంధించిన పార్టీల సంఘం సమావేశంలో శ్రీ సాదిక్ విజ్ఞప్తి చేస్తూ, ఈ సమస్యను చర్చలద్వారా పరిష్కరించజాలమని, కేంద్రప్రభుత్వంలో పనే తనతోటి దేశస్థులందరికీ స్పష్టం చేయదలచుకొన్నానని అన్నారు. పాకిస్తాన్ దవుష్ట్యాన్ని శాశ్వతంగా అంతమొందించడం కోసం, మనం ఖచ్చితమైన, దృఢమైన చర్యలను తీసుకొనవలసి వున్నదని ఆయన చెప్పారు.

యుద్ధవిరమణశ్రేణిని పాకిస్తాన్ నిరంతరం ఉల్లంఘిస్తూ, దురాక్రమణ చర్యలు జరుపుతుంటే యుద్ధ విరమణ ఒప్పందాన్ని భారత్ ఒక్కటే ఏకపక్షంగా గౌరవించజాలదని ఆయన అన్నారు.

గత 18 సంవత్సరాలుగా పాకిస్తాన్ పెక్కు సందర్భాలలో యుద్ధవిరమణశ్రేణిని ఉల్లంఘించి, భారతదేశంపై రెండుసార్లు దాడి జరిపిందని ఆయన చెప్పారు.

కాని భారతదేశంమాత్రం ఇంతవరకు ఒక్కసారికూడా యుద్ధవిరమణశ్రేణిని ఉల్లంఘించిన సంఘటన ఏదీ సంభవించలేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుతంవున్న యుద్ధవిరమణశ్రేణిని భారత్‌కు అనుకూలంగా ఏర్పాటుచేయడం జరిగింది, పాకిస్తాన్ తరచూ ఆ శ్రేణిని ఉల్లంఘించడమే ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. అందుచేత భారత్ భద్రతకు, రక్షణకు తగినవిధంగా ఆ శ్రేణిని తిరిగి ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

భారత భద్రతాదళాలు ఇంతవరకు పాకిస్తాన్ దుండగులతో జరుపుతున్న పోరాటంలో రక్షణచర్యలమార్గమే తీసుకొంటున్నాయని, అయితే ఎదురు దాడులు, జరిపి దురాక్రమణదారులు ఎక్కడవున్నా వారిని మట్టుపెట్టే సమయం వస్తుందని ఆయన ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రస్తుతం కొత్తదాడిని జరపడంద్వారా, చర్చలకు ఏలాంటిలక్షణం లేకుండా చేసిస్తుని, ఆయన అన్నారు.

పాకిస్తాన్‌చే పురికొలపబడిన ముజాహిద్‌దళాన్ని భారతీయ పౌర, సైనికబలగాలు సమర్థవంతంగా త్రిప్పికొట్టాయని, అంతేకాక పాకిస్తాన్‌నుంచి ఇకముందు ప్రవాహం వుండదని మాత్రం భావించరాదని, అది నిరంతరం మనకు ముప్పుగా తయారైనదని, ఈ ముప్పును శాశ్వతంగా నిర్మూలించివేయాలని ఆయన చెప్పారు.

ప్రస్తుతం అగ్రశ్రేణి ప్రాంతంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ బృందం సభ్యురాలు శ్రీమతి శాంతాబక్షి మాట్లాడుతూ, పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొంటున్న కాశ్మీర్ ప్రజలను, ప్రభుత్వాన్ని అభినందించారు.

విఫలమైన పాకిస్తాన్ ఎత్తుగడ

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ కొత్తఎత్తుగడ విఫలమైనదని, అతిక్రమణదారులు పలాయనం చిత్తగించి వున్నారని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్, నిన్న ఇక్కడ జరిగిన పాకిస్తాన్ దురాక్రమణ వ్యతిరేక మహాసభకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

అతిక్రమణదారులను అతిత్వరలోనే వారి రహస్యస్థావరాలనుంచి బయటకు తరిమడం జరుగుతుందని, అందరు దురాక్రమణదారులకుపట్టేగతే వారికి కూడా పడుతుందని, శ్రీ సాదిక్ అన్నారు. ఈ వాక్యాలు విలేకరుల సభలో పాల్గొన్న పదివేలమంది ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

పాకిస్తాన్ దవుష్ట్యానికి కారణభూతమైన వాటిని నిర్మూలించడంలో ఏ శక్తీ కాశ్మీర్ ప్రజలను నిరోధించలేదని, ప్రస్తుత పరిస్థితిలో సమైక్యం అత్యవసరమని శ్రీ సాదిక్ చెప్పారు.

కేంద్ర పెట్రోలియంశాఖామంత్రి డాక్టర్ హుమాయూన్‌కబీర్ మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్య మతసంబంధమైనది కాదని, అది దేశ సర్వసత్తాక్రమతిత్తికి సంబంధించినదని అన్నారు.

కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ షామనవాజఖాన్, డి. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ముస్తాక్ అహ్మద్, కెప్టెన్ శాంతిబాబు మరియు శ్రీమతి అబిదా అహతోలీ ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

సమితి పరిశీలకునితో జనరల్ చౌధురి భేటి

నిన్న శ్రీనగర్‌ను సందర్శించిన భారత సైనికదళాల ప్రధానాధికారి జనరల్ జె. ఎన్. చౌధురి వ్యవస్థాపితి ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ నిమ్మో కలుసుకొన్నారు.

పాకిస్తాన్ రెగ్యులర్ సేనలు, సాయుధ దురాక్రమణదారులు యుద్ధవిరమణశ్రేణిని నిరంతరం ఉల్లంఘిస్తున్న విషయాన్ని జనరల్ చౌధురి, జనరల్ నిమ్మోకృష్టికి మరల తీసుకొని వచ్చినట్లు తెలుస్తున్నారు.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం

పత్రికలో వార్తలు నిజం కావని కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణంలో జాప్యం కలుగవచ్చునే వార్తలు ప్రభుత్వదృష్టికి వచ్చినవి అవి కేవలం నిరాధారమని నేడు కేంద్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

సోవియట్ యూనియన్‌తో ఒప్పందం చేసుకొన్నప్పటి నుండి బొకారో కర్మాగారం నిర్మాణంలో ఎటువంటి జాప్యం జరుగటం లేదు. అక్టోబరులో ప్రాజెక్టు నిపిడికి అంచనాలనుపే భూమిని తయారుచేసే కార్యక్రమానికి అవసరమైన సహకారం రష్యావుండి అందుతుందని భావించబడింది. ఆ సహకారం యిప్పటికే అందింది. ఈ పనికి కాంట్రాక్టు పిలవటం, అటుతరువాత యీ పనిని హిందూస్థాన్ స్టీల్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు అప్పజెప్పాలని నిర్ణయించటం జరగటంచేత యీ కాంట్రాక్టు రద్దుచేయటం జరిగింది. హిందూస్థాన్ స్టీల్ కన్‌స్ట్రక్షన్ సంస్థ తమపని ప్రారంభించటంలో కొంత ఆలస్యమయింది అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొల్హాపూర్, ఆగస్టు 22 : గురువారం నాటి లూటీలు, దోపిడీలు పురస్కరించుకుని యివాళ రాత్రిదాకా, 320 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఫతేసింగ్ దీక్షకు ఆకాశీశ్ మద్దతు

అహమదాబాద్, ఆగస్టు 23 : పంజాబు సుభాకారికి సంగ్‌ఫతేసింగ్ తలపెట్టిన ఆమరణ నిరాహారదీక్ష, ఆత్మాహుతిని ఆకాశీదళ కార్యవర్గం (మాస్టర్ తారాసింగ్‌వర్గం) బలపరిచింది.

సిక్కులకు భారతదేశంలో ప్రత్యేకమైన రాజకీయ చరిత్ర వుండాలని యీ కార్యవర్గం కోరింది.

ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన మాస్టర్ తారాసింగ్ పాటియాలాలోని సమయానికి రాలేకపోయారు. పార్టీదాంటు సభ్యులు శ్రీ జస్వంత్‌సింగ్‌లేనూ 10 మంది సభ్యులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

కలకత్తా, ఆగస్టు 22 : చక్కు, ఇసుము ఫైరోలోయ్ ఆల్లాయ్ రేషనింగ్ డిమాండు లైసెన్సింగ్ విధానాన్ని ఉక్కు, ఇసుము రోపాల కంట్రోలర్ శ్రీ వాసేంద్రబాబూర్ నిన్న ప్రకటించారు.

ఎంపీ ఎన్నికల పిటిషన్ కొట్టివేత

ఆగ్రా, ఆగస్టు 23 : పార్లమెంటు సభ్యుడు రాజకీయ నిరాహారదీక్ష, ఆత్మాహుతిని ఆకాశీ దళ కార్యవర్గం (మాస్టర్ తారాసింగ్‌వర్గం) బలపరిచింది.

సిక్కులకు భారతదేశంలో ప్రత్యేకమైన రాజకీయ చరిత్ర వుండాలని యీ కార్యవర్గం కోరింది.

ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన మాస్టర్ తారాసింగ్ పాటియాలాలో సమయానికి రాలేకపోయారు. పార్టీదాంటు సభ్యులు శ్రీ జస్వంత్‌సింగ్‌లేనూ 10 మంది సభ్యులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

కలకత్తా, ఆగస్టు 22 : చక్కు, ఇసుము ఫైరోలోయ్ ఆల్లాయ్ రేషనింగ్ డిమాండు లైసెన్సింగ్ విధానాన్ని ఉక్కు, ఇసుము రోపాల కంట్రోలర్ శ్రీ వాసేంద్రబాబూర్ నిన్న ప్రకటించారు.

విద్యాశాఖ డైరెక్టరేట్ విభజన తగదు

ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహించే 6 గురు శాసనమండలి సభ్యుల ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 23:

ప్రస్తుత విద్యాశాఖ డైరెక్టరేటును విభజించి, కళాశాల విద్యకు ప్రత్యేక డైరెక్టరేటును ఏర్పాటు చేయడాన్ని శాసన మండలిలో ఉపాధ్యాయ నియోజక వర్గాలనుండి ఎన్నికైన ఆరుగురు సభ్యులు వ్యతిరేకించారు.

ఈ ఆరుగురు సభ్యులపేర్లు ఇవి: శ్రీయుతులు వి. పి. రఘవాచారి, పి. శ్రీరామమూర్తి, ఎస్. ఎ. పి. పి. కూర్మాచార్యులు, ఎస్. రామకృష్ణయ్య, సి.హెచ్. లక్ష్మయ్య, వి. విజయలక్ష్మి.

వీరు విడి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమ అభిప్రాయం తెలియజేశారు. ఈ డైరెక్టరేట్ విభజనం అత్యంత ప్రమాదకరమైన చర్య అనీ, ఇందువల్ల రాష్ట్రంలోని విద్యా విధానం పూర్తిగా దెబ్బతింటుందనీ వీరు పేర్కొన్నారు.

ఈ నిర్ణయం శాసన సభలో రెంటిలోనూ అన్ని పక్షాల సభ్యులూ వ్యతిరేకించినప్పటికీ, ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. ఈ విధంగా శాసన సభ్యుల విద్యా సంబంధ సంఘానికి మరల నివేదించాలని ప్రభుత్వం చేసిన సూచనను పరిశీలించడం కాదనీ దీనికి కారణం శాసనసభ అభిప్రాయాన్ని త్రోసివేసి, మరో మార్గంలో తమ నిర్ణయాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడినదనీ అన్నారు.

విద్యకు కాలేజీలే, యూనివర్సిటీ, ప్రాథమిక డైరెక్టరేట్లుగా విభజించడం వాంఛనీయం కాదనీ, ఈ డైరెక్టరేట్లను విడదీసిన ప్రాంతాలలో ఇవి సంతృప్తికరంగా పనిచేయడంలేదనీ విద్యా సంఘం ఏర్పాటుచేసిన పరిశీలనా సంస్థలు సంఘం అభిప్రాయాలు అభిప్రాయపడ్డాయని వీరు అన్నారు.

పైగా అటువంటి సమస్యలు రాష్ట్రానికి వచ్చిన విద్యా సంఘ సభ్యులుగాడా కళాశాల విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటుచేసే ప్రతిపాదన వ్యతిరేకించనీ, స్వతంత్రంగా వ్యవహరించే శాఖను నిర్వహణం చేసే సమర్థుడు ప్రభుత్వం ఎదుర్కొనలేక ఉంటుందని వారు చెప్పారనీ అన్నారు.

ఒకే శాఖలోని వివిధ రంగాలను సమన్వయపరచడంలో మంచి పద్ధతులను కనుగొనవలసి ఉండగా, శాఖను ఎక్కువచేసే యీ నిర్ణయం పరిణత జటిలం చేయడం గణనీయమైన పని కాదన్నారు.

శృంగేరీ పీఠాధిపతి వార్షిక విద్వత్ సదస్సు

ఈ ఏడాది సేలంలో ఏర్పాటు

సేలం, ఆగస్టు 21 : శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులవారు తమ వార్షిక విద్వత్సదస్సును ఈ ఏడాది సేలంలో ఏర్పరిచారు.

10 రోజులపాటు జరిగే ఈ సదస్సు అగస్టు 10 న ప్రారంభమవుతుంది. వారణాసి, కలకత్తా, కాశ్మీర్, లంబాబాద్, హరిద్వార్, తదితర కేంద్రాల సంస్కృతపండితులు హాజరవుతారు.

కొన్ని శతాబ్దాలుగా ఈ సదస్సులు జరుగుతున్నాయి. ఇటీవల పీఠపతి భగవదారాధన చేయటానికి ప్రభుత్వం ముందుకువచ్చింది.

పంజాబులో సంతకాల సేకరణం

రాంకిషన్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్నదట

చండీగఢ్, ఆగస్టు 23 : పంజాబు ముఖ్యమంత్రి రాంకిషన్‌కు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమం కొనసాగుతున్నదని మంత్రివర్గపు ప్రతికూల వర్గ ప్రతినిధి తెలియజేశారు.

కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సమర్పించేందుకు శాసన సభలోని 140 మంది కాంగ్రెసు సభ్యులలోను 84 మంది పిడివిడిగా దరఖాస్తులు సమర్పించారని ఆయన తెలియజేశారు. ఈదరఖాస్తులలోనిలంతేపణంన్నీదాదాపు ఒకే రకంగా వున్నాయి. ముఖ్యమంత్రిని అనుసరిస్తున్న బలహీనపు విధానాన్ని ప్రతి అర్జీదారు నిశితంగా విమర్శించాడు. పంజాబులో తిరిగి మత కలహాలు రేకెత్తడానికి ముఖ్యమంత్రి కారణమని వారు అరోపించి ప్రస్తుతం వున్న అతిక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు సమర్థమైన నాయకత్వం వుండాలని వారు అభిప్రాయపడుతున్నారని ఆ ప్రతినిధి అన్నారు.

ఆగస్టు 23 న జరిగిన ఈ అర్జీలన్నీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపగలనని ఆయన అన్నారు.

నాలుగవ ప్రణాళిక 2 వ సంవత్సరంలో

మద్రాసు, కలకత్తా జంట రైలు మార్గం నిర్మాణం పూర్తి

కలకత్తా, ఆగస్టు 22 : దేశంలోని ప్రధానమైన రైలుట్రంకుమార్గాలన్నిటినీ నాలుగవ ప్రణాళికాంతానికి జంట రైలు మార్గాలుగా మార్చటం జరుగుతుందని రైల్వేబోర్డు అధ్యక్షులు శ్రీ కృపాల్ సింగ్ వెల్లడించారు

నిన్న యిక్కడ భారత వాణిజ్యమండలి, జాతీయ వాణిజ్య మండలుల సమావేశాల్లో ప్రసంగించుతూ, యీ సంవత్సరం యీ క్రింది ప్రాంతాలలో జంట రైలు మార్గాల నిర్మాణం జరుగుతుందని శ్రీ సింగ్ అన్నారు. ఆగ్నేయ రైల్వేమార్గంలో ఖరగ్‌పూర్—విజయనగరం (703 కిలోమీటర్లు) వాల్తేరు—సూదూరు మార్గం, మద్రాస్—తిరుపతి, ఘజియాబాద్—లలిఘర్, బయానా—ఆఖేరీ, మథుర—బయానా రైలుమార్గాలు.

కలకత్తా—మద్రాసులను కలిపే ఈస్టు కోస్టు జంటమార్గం నాలుగవ ప్రణాళిక ద్వితీయ సంవత్సరానికి పూర్తి అవుతుంది. కలకత్తా—ఢిల్లీ జంట రైలుమార్గం మాత్రం అంతకుముందే పూర్తి అవుతుంది.

హౌరా—మద్రాసు మెయిల్ రైలు మార్గంలో యీ అక్టోబరునుండి డీసెల్ ఇంజన్లు ప్రవేశపెడ్తారు.

వచ్చేసంవత్సరం ఏప్రిల్ నాటికి ఇటార్సి వద్ద 'డీసెల్ ఇంజన్ల' డ్ నిర్మాణం పూర్తవుతుంది. అసిమ్మట ఢిల్లీ—మద్రాసుల మధ్య ప్యాసెంజరుబళ్లకు కూడా డీసెల్ ఇంజన్లను అమర్చుతారని శ్రీ సింగ్ వెల్లడించారు.

కృష్ణానదిపై జంట రైలుమార్గం నిర్మాణం పూర్తి కావడంతోనే, మద్రాసు—కలకత్తాల మధ్య (వాల్తేరుమీదుగా) సరుకు రవాణా విషయంలో ఎలాంటి ఆటంకా లుండవని ఆయన అన్నారు.

బెండర్లను ఆమోదించనందున ఆర్. టి. సి. కి 12 వేలు నష్టం

బస్సులపై ప్రకటనల విషయం: ప్రభుత్వ ఆడిట్ రిపోర్టులో వెల్లడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23: తెలంగాణాలోను, కృష్ణాడివిజన్‌లోను గల బస్సులపై ప్రకటనలకు సంబంధించి వచ్చిన టెండర్లను అంగీకరించనందున ఆర్. టి. సి. సంస్థకు 1962—63 లో రు 12,429 నష్టం వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ 1965 ఆడిట్ రిపోర్టులో ఈ విషయం వెల్లడి అయింది.

పై ప్రాంతాలలోని బస్సులపై ప్రకటనలకు 1962—63 లో రు 17250 ల నికరాదాయాన్ని హామీ యిచ్చే టెండర్ 1962 మార్చిలో రోడ్డు రవాణా సంస్థకు వచ్చింది. కాని దీనిని త్రోసివేస్తూ యీ ప్రకటనలను స్వయంగా సేకరించాలని నిర్ణయించి కమిషన్ ఏజంట్లను కూడా నియమించడం జరిగింది. అయితే డిపార్ట్‌మెంటల్‌గా నంద్యాలలో ఒక్క ప్రకటనను కూడా సేకరించలేకపోయారు. కృష్ణా డివిజన్‌లో కమిషన్ ఏజంట్లు మాత్రం రు 4,821 ల విలువగల ప్రకటనలను సేకరించారు.

పరిశోధనా కృషికి నిధులు, సిబ్బంది కొరత

న్యూఢిల్లీ, ఆగస్టు 23: చాలినంతగా నిధులు లభించకపోవడం, అవసరమైనంత సిబ్బంది లేక పోవడం, కార్యాచరణలో స్వేచ్ఛ లేకపోవడమనేది మన దేశంలోని పరిశోధనా కేంద్రాల కృషికి అవరోధాలుగా పరిణమించాయి.

దేశంలో పరిశోధనా కార్యకలాపాలను పరిశీలించి అభివృద్ధికి తగు చర్యలను సూచించే నిమిత్తం శ్రీ నెహ్రూ 1963 లో నియమించిన ఒక సంఘం పైన పేర్కొన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది.

ఈ పరిశీలక సంఘానికి డాక్టర్ హెచ్. జె. భాభా అధ్యక్షుడు. డాక్టర్ యస్. యస్ భేర్, డాక్టర్ డి. యస్. కోఠారి, డాక్టర్ యస్. హెచ్. జహీర్, డాక్టర్ యస్. భగవంతం ఈ సంఘంలో సభ్యులు.

పరిశోధన అభివృద్ధి డైరెక్టరేట్ యూజ మాన్యుయల్‌లోని పరిశోధనాలయాలను, పౌర విమానయాన శాఖ అధ్యర్యంలో రేడియో యంత్రాల నిర్మాణం, అభివృద్ధి సంస్థ కార్యకలాపాలను 1963—64 సంవత్సరాలలో ఈ సంఘం పరిశీలించింది.

సెకండరీ పాఠశాలల్లో గ్రేడ్ I హిందీ పండితులు

నియామకంపై ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 23: సెకండరీ పాఠశాలలో హాయ్యర్ ఫిఫ్త్‌ఫారంవరకు ఉన్న పాఠశాలలోనూ ఒక గ్రేడ్ 1 హిందీ పండిట్ పదవిని మంజూరు చేస్తానని తాము గత జూలై 22 న ఉపాధ్యాయప్రతినిధులతో జరిపిన చర్చలో అంగీకరించిన మాట నిజమే నని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

శాసన మండలిలో మొన్న శ్రీ విజయరామరాజు ప్రశ్నకు సమాధానం యిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

హిందీ పండితులకయ్యే ఖర్చును పూర్తిగా భరించాలని కేంద్రాన్ని కోరామనీ, అప్పటికి వారినుంచి సమాధానం రానందున గత మార్చి 20 వ తేదీన జారీ చేసిన ఉత్తర్వును హిందీయేతర పండితులకు పరిమితం చేయడం జరిగినదనీ కూడా ఆయన తెలిపారు.

విజయవాడ క్లాత్ మర్చంట్స్‌అసోసియేషన్ 31 వ వార్షికోత్సవం 24 వ తారీఖున అసోసియేషన్ వారి జూబిలీ హాలులో జరుగుతుంది. వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు పంతులు అధ్యక్షత వహిస్తారు. శ్రీ వేమూరి వెంకట రత్నం ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ మాజేటిరామమోహనరావు జాతీయ జెండాను, శ్రీ గంధింక్ష ఖాణ్యస్వామి సంఘ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. SER/1/65-66/Engg(Civil)

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

కేటగిరి నెం. 1: పార్‌మన్—ఖాళీ—ఒకటి (గర్డర్) స్కేలు: రు 450—575 (ఎ ఎస్) వయసు: 35 యేండ్లవరకు అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాతగుర్తింపబడిన యేడేళ్ల ఒక వర్క్‌షాపులో 5వండ్లు మెకానికల్ అప్రెంటీషిప్‌చేయవలెను. అనుభవము: ముఖ్యమైనది. భారమైన ఉక్కు స్ట్రక్చర్లు ఫేబ్రికేషన్ మరియు బ్రిడ్జి గర్డర్ల పనులుచేయు గొప్ప వర్క్‌షాపులో సూపర్‌వైజరుగా కనీసము 7 యేండ్లు పని చేసిన అనుభవము, కోరతగినది: స్పార్క్ ఇగ్నీషన్ మరియు కంప్రెషన్ ఇగ్నీషన్ ఇంజనుల మెయింటెనెన్సు, మెషిన్‌షాపు, మిల్‌రైట్ షాపునందు అనుభవము, గుర్తింపబడిన వర్క్‌షాపులో ప్రొడక్షన్, ప్లానింగ్, ఎస్టిమేషన్ పనుల అనుభవము, టెక్నికల్ కరస్పాండెన్సు డ్రాఫ్టింగులో సామర్థ్యముపొందియుండవలెను.

కేటగిరి నెం: 2. పార్‌మన్—ఖాళీ ఒకటి (ప్రొజెక్షన్)స్కేలు: రు450—575(ఎఎస్) వయసు 35యేండ్లవరకు.అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాతగుర్తింపబడిన వర్క్‌షాపులోదేనియందైన 5వండ్లు మెకానికల్ అప్రెంటీస్‌గా పనిచేసి యుండవలెను. అనుభవము:— ముఖ్యమైనది.: భారమైన ఉక్కు స్ట్రక్చర్ల ఫేబ్రికేషన్ మరియు బ్రిడ్జి గర్డర్లు, మెషన్‌షాప్, మిల్‌రైట్‌షాపు, స్మిత్తి, ఫౌండ్రీషాపు పనులు గల వర్క్‌షాపులో ప్రొడక్షన్ కంట్రోలు సూపర్‌వైజరుగ కనీసము 7 యేండ్ల అనుభవము: రేట్లు నిర్ణయించుటలోను, వివిధ రకములైన యంత్రముల పనుల అంచనా వేయుటలోను, మంచి అనుభవము వుండవలెను కోరదగినది: స్పార్క్ ఇగ్నీషన్ మరియు కంప్రెషన్ ఇగ్నిషన్ ఇంజనుల మెయింటెనెన్సు నందున్ను టెక్నికల్ కరస్పాండెన్సు డ్రాఫ్టింగు నందు మంచి ప్రవేశము వుండవలెను.

కేటగిరీ నెం. 3: అసిస్టెంట్ పోర్మెన్—ఖాళీ ఒకటి (రేట్‌ఫిక్సింగ్)స్కేలు: రు 335 485 (ఎ ఎస్) వయస్సు 35 యేండ్లవరకు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్‌గానిలేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాత గుర్తింపబడినవర్క్‌షాపులో 5 యేండ్లు మెకానికల్ అప్రెంటీస్‌గా పనిచేసి యుండవలెను. అనుభవము. ముఖ్యమైనది—స్ట్రక్చర్ ఫేబ్రికేషన్, మెషీన్‌షాపు, స్మిత్తి, ఫౌండ్రీ షాపులం ఒక గుర్తింపబడిన వర్క్‌షాపులో కనీసము 5 యేండ్లు సూపర్‌వైజింగ్ కేడరులో అనుభవము. రేట్లు నిర్ణయించుటలో పరిపూర్ణమైన అనుభవము, వివిధ యంత్రముల పనితక్తి తెలిసికొనుటలో మంచి అనుభవము.

కేటగిరి నెం. 4: అసిస్టెంటు పోర్మెన్: ఖాళీ ఒకటి: (పెయింటింగ్) స్కేలు రు 335 485 (ఎ ఎస్) వయస్సు 35 యేండ్లవరకు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లోడిప్లొమా లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాత గుర్తింపబడిన వర్క్‌షాపులో 5 యేండ్లు మెకానికల్ అప్రెంటీస్‌గా పనిచేసి యుండవలెను. అనుభవము: మెకానికల్ ఇంజనీరింగ్‌లోడిప్లొమా లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాతగుర్తింపబడిన వర్క్‌షాపులోదేనియందైన 5వండ్లు మెకానికల్ అప్రెంటీస్‌గా పనిచేసి యుండవలెను. అనుభవము: మిల్‌రైట్ రిపేర్లు చేయు గుర్తింపబడిన వర్క్‌షాపులో కనీసము 5 యేండ్లు సూపర్‌వైజరుగా పనిచేసినలనుభవము. మిల్‌రైట్ రిపేర్లు స్వయముగా చేయుగలిగి వుండవలెను. అనగా వర్క్‌షాపునకు సంబంధించిన ప్లేనింగ్, షేపింగ్, డ్రిల్లింగ్, లేత్, మిల్లింగ్, స్లాటింగ్ వగైరా వర్క్‌షాపు మిషనుల మరామత్తులు చేయుగలిగివుండవలెను.

కేటగిరీ నెం. 5: వార్డ్‌మెన్ గ్రేడ్ 'సి'—ఖాళీ ఒకటి. (మెషిన్ షాప్) స్కేలు రు. 205—280 ఎ. ఎస్. వయస్సు 30 యేండ్లకు మించియుండరాదు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగులోడిప్లొమా లేక దానికి సమానము అనగామెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాత గుర్తింపబడినవర్క్‌షాపులోదేనియందైనా 5 యేండ్లు మెకానికల్ అప్రెంటీస్‌షిప్‌చేసి యుండవలెను. అనుభవము: గుర్తింపబడిన వర్క్‌షాపులో దేనియందైనా కనీసము ఒకయేడాది సూపర్‌వైజరుగా పనిచేసిన అనుభవము.

కేటగిరి నెం. 6: ఫ్యాక్టెస్‌గ్రేడ్ 'బి'—ఖాళీ ఒకటి (స్ట్రక్చర్) స్కేలు: రు 205—280 ఎ ఎస్. వయస్సు: 30 యేండ్లకు మించరాదు. అర్హతలు మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా, లేక దానికి సమానము అనగా మెట్రిక్యులేషన్‌గా లేక దానికి సమానమైన పరీక్ష పాసైనతరువాత గుర్తింపబడిన వర్క్‌షాపులో 5 యేండ్ల మెకానికల్ అప్రెంటీస్‌షిప్ చేసియుండవలెను. అనుభవము స్ట్రక్చరల్ ఫేబ్రికేషన్, మెషీన్‌షాపు, స్మిత్తి, ఫౌండ్రీ షాపులం ఒక గుర్తింపబడిన వర్క్‌షాపులో కనీసము 5 యేండ్లు సూపర్‌వైజింగ్ కేడరులో అనుభవము. రేట్లు నిర్ణయించుటలో పరిపూర్ణమైన అనుభవము, వివిధ యంత్రముల పనితక్తి తెలిసికొనుటలో మంచి అనుభవము. టీసెల్/పెట్రోల్ ఇంజనులు పివోహెచ్ వర్కింగు మరియు వాటి మరామత్తు పనులలో కనీసము 7 యేండ్ల అనుభవము ఉండవలెను.

కేటగిరి నెం: 8: హైలీ స్కిల్డ్ ఫిట్టర్ గ్రేడ్ 1 ఖాళీ ఒకటి (మిల్‌రైట్‌షాప్) స్కేలు రు 175—240 ఎ ఎస్. వయసు 40 యేండ్లకు మించి యుండరాదు. అర్హతలు: ఇంగ్లీషు బాగా చదువగలిగివుంటూ, ఫిట్టర్ వృత్తికి సంబంధించిన పనిముట్లు వన్నింటిని నేర్పుతో వాడగలిగి యుండవలెను. తనపనికి సంబంధించిన సాధారణ డ్రాయింగులు చదివి అందుకు సంబంధించిన పనులు చేయగలిగివుండవలెను. డీసెల్ లేక పెట్రోల్ ఇంజను/కంప్రెసర్ల/సంపింగుసెట్లు/ట్రక్కులు/బస్సులువైగా లలలోయే భాగములందైన లోపములు కలిగిన వాటిని గుర్తించి పని చేయగలిగివుండవలెను. అట్టి లోపములపై వర్క్‌షాపు యంత్ర పరికరములను విడగొట్టి మరామతులపనిచేసి, ఫీలర్ హాల్ చేసి, పనిలో వాని బిగించగలిగి యుండవలెను. వర్క్‌షాపు మిషనరీ, యంత్రపరికరముల పరిచయముకలిగి, వాటిని పూర్తిగా ఓవర్ హాల్ చేయుటకు, వోవర్‌హాల్ చేసినతరువాత టెస్టు చేయుటకు చాలిన వుండవలెను. అనుభవము: గుర్తింపబడిన వర్క్‌షాపులోమెషీనుల రిపేరు పనులందు కనీసము 7 యేండ్ల అనుభవము ఉండవలెను.

కేటగిరి నెం: 9: హైలీ స్కిల్డ్ మెకానిక్ గ్రేడ్ II ఖాళీలు—3. (మోటార్‌షాప్) ఒకఖాళీ పెడ్యూలు తెగలకుకేటాయించబడినది స్కేలు రు 110—212 ఎ ఎస్. వయసు 40 యేండ్లు మించరాదు.అర్హతలు: ఇంగ్లీషు చదివివుండవలెను. మెకానిక్స్‌వృత్తికి సంబంధించిన పనిముట్లు వన్నింటిని నేర్పుతో వాడగలిగి యుండవలెను. తనపనికి సంబంధించిన సాధారణ డ్రాయింగులు చదివి అందుకు సంబంధించిన పనులు చేయగలిగివుండవలెను. డీసెల్ లేక పెట్రోల్ ఇంజను/కంప్రెసర్ల/సంపింగుసెట్లు/ట్రక్కులు/బస్సులువైగా లలలోయే భాగములందైన లోపములు కలిగిన వాటిని గుర్తించి పని చేయగలిగివుండవలెను. అట్టి లోపములపై వర్క్‌షాపు యంత్ర పరికరములను విడగొట్టి మరామతులపనిచేసి, ఫీలర్ హాల్ చేసి, పనిలో వాని బిగించగలిగి యుండవలెను. వర్క్‌షాపు మిషనరీ, యంత్రపరికరముల పరిచయముకలిగి, వాటిని పూర్తిగా ఓవర్ హాల్ చేయుటకు, వోవర్‌హాల్ చేసినతరువాత టెస్టు చేయుటకు చాలిన వుండవలెను. అనుభవము: గుర్తింపబడిన వర్క్‌షాపులోమెషీనుల రిపేరు పనులందు క

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ ద్వాదశి 1965 సం. ఆగస్టు 24 మంగళవారం మం॥ ద్వాదశి: ఉ. 8—13; త్రయోదశి: తె. 5—38 పునర్వసు వ. 12—13 వర్జ్యం: రా. 7—39 మొదలు 9—8 వరకు.

1965 సం. ఆగస్టు 25 బుధవారం బ॥ చతుర్దశి. తె. 2—59; పుష్యమి: వ. 10—24; వర్జ్యం రా. 10—16 మొదలు 11—45 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ బ॥ ద్వాదశి
మంగళవారం

థాంట్ ఆలోచన

—o:o—

కాశ్మీర్‌ను గురించి సమితి కార్యదర్శి ఆందోళన చెందుతున్నారంటే ఆశ్చర్యం లేదు. కాని ఆయన ఈ వ్యవహారంలో తగినట్లు మాత్రం వ్యవహరించడంలేదు. కార్గిల్ విషయంలో ఇచ్చిన హామీలను ఆయన పాటించలేక పోయినారు. సమితి పర్యవేక్షకులు పాక్ దుండగీండ్రను రాకుండా చెయ్యడంలో నేమి, పాక్ అతిక్రమణలను అరికట్టడం విషయంలోనేమి అశక్తులై పోయినారు. పైగా దీనికితోడు కాశ్మీర్ వ్యవహారంలో చేయదలచుకొన్న ప్రకటనను వాయిదా వేసుకొన్నట్లుకూడా వార్తలు వున్నాయి.

ఈ పరిస్థితిలో పాక్ అతిక్రమణల విషయం పరిశీలించేందుకు డాక్టర్ రాల్ఫ్‌బంచ్‌ను పంపాలని సమితి కార్యదర్శి అనుకొన్నట్లు తెలియవస్తున్నది. అతిక్రమణలను పరిశీలించేందుకు సమితి తాలూకు పర్యవేక్షకులు వుండనే వున్నారు. డాక్టర్ బంచ్‌తో ఇక్కడి నిమిత్తం ఏమి వచ్చింది? యుద్ధ విరమణ పర్యవేక్షకుల నిజాయితీలోనూ సామర్థ్య విశేషాలలోను శ్రీ థాంట్‌కు నమ్మకం సడిలిందా? ఎందుచేతనంటే ఎట్టకేలకు ఆ పర్యవేక్షకులు కూడా కాశ్మీర్‌లో పాకిస్తాన్ అతిక్రమణలు అధికం అయినట్లు ఇటీవల నివేదించి వున్నట్లు తెలియవస్తున్నది. అప్పుడు డాక్టర్ బంచ్‌ని పంపడంలో ప్రయోజనం ఏమిటో?

ఇప్పుడు పాకిస్తాన్ యుద్ధ విరమణ పరిహద్దులను అతిక్రమించే తమ సూత్రాలు ఉల్లంఘనలను కూడా అతిక్రమించి పోయింది దుండగీండ్రకు అయుధాలు మొదలైనవి ఇచ్చి కాశ్మీర్‌లోకి పంపిస్తున్నది. కాశ్మీర్‌లో వాళ్ళు రాక్షస కృత్యాలు జరిపే కార్యక్రమం మీద దాటుగా ప్రవేశించారు భారత సైన్యమే గనుక అప్రమత్తంగా లేని ఎడంలో అక్కడి విలయం జరిగివుండేది పాకిస్తాన్ యోక్క ఈ ఘోర ప్రయత్నాన్ని రుజువు చెయ్యడానికి పెద్ద సాక్ష్యం ఏమీ అక్కర లేదు. పాకిస్తాన్ నాయకులే పరోక్షంగా ఈ ప్రయత్నాన్ని అంగీకరిస్తున్నారు.

అందువల్లనే భారత దేశం ఈ వ్యవహారంలో స్పష్టమైన నిర్ణయానికి రావడం జరిగింది ప్రధాని శ్రీ శాస్త్రి మాటల్లో చెప్పాలంటే "బలప్రయోగాన్ని బలప్రయోగంతో ఎదుర్కొనడమే" ఈ నిర్ణయం ఉద్దేశం. ఇంతకాలం ఓపికపట్టి భారత దేశం ఈ నిర్ణయాన్ని చేసుకోవలసి వచ్చింది కార్గిల్‌లో ఆ నిర్ణయం యోక్క ఆచరణ పద్ధతి ఏమిటో ప్రదర్శించబడినది.

దానితో పాకిస్తాన్‌కు, ఇంకా ఇతరులకు ముఖ్యంగా సమితికి భారతప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టపడి వుంటుంది; ఉండాలి.

పైగా యుద్ధ విరమణ సరిహద్దులను పాకిస్తాన్ అతిక్రమించడం ఇది మొదటిసారిగా, కొత్తగా చేస్తున్న పనికాదు. యుద్ధ విరమణ సరిహద్దులంటూ ఏర్పడినప్పటినుంచీ పాకిస్తాన్ ఈ రకం అఘాయిత్యాలకు ఒడిగట్టుతూనేవుంది. ఆ సరిహద్దులను పర్యవేక్షించవలసిన బాధ్యతను పెట్టుకొని సమితి ఇంతవరకు ఏమిచేసింది? అదినుంచీ ఈ కాశ్మీర్ వ్యవహారంలో సమితి సడిచినవద్ధతేయోగ్యంగా లేదు. వ్యవహారాన్ని పరిష్కరించడం బదులు జటిలంచేస్తూ వచ్చింది. దురాక్రమణ చేస్తున్న పాకిస్తాన్‌ను, దురాక్రమణకుగురైన భారత్‌ను ఒకే త్రాసులో సమ స్థితిలో నిలపడం మొదలు పెట్టింది. ఇప్పుడు డాక్టర్ బంచ్‌ని పంపాలన్న ఆలోచన వార్తయే యథార్థమైతే ఇందులోకూడా అదే వైఖరి గోచరం అవుతున్నది. భారతదేశాన్ని శంకిస్తున్న లక్షణం కూడా ఇందులో ధ్వనిస్తున్నది. ఈ పద్ధతిలో డాక్టర్ బంచ్‌ని పంపడం అనవసరం. అయితే డాక్టర్ బంచ్ వస్తే అయినకు వ్యక్తిగతంగా మర్యాదలు భారత దేశంలో జరుగుతాయి. కాని సమితి కార్యదర్శి డాక్టర్ బంచ్‌ని పాకిస్తాన్‌కు పంపి, ఇప్పుడు సాగిస్తున్న దురంతి కృత్యాలనుంచి ఆ దేశాన్ని నివారింప చేయగలిగితే అప్పుడు ఆయన కృషి చరితార్థం అవుతుంది.

—:o:—

ఆలమూరు దుర్ఘటన

—:o:—

ఆలమూరు దగ్గర గౌతమి నదిమీద కిడుతున్న వంతెన తాలూకు దూలం కూలి ఘోరమైన ప్రమాదం జరిగింది. ప్రమాదం వివరాలు ఇంకా పూర్తిగా అందలేదు కాని ప్రమాదం యోక్క తీవ్రత ఎంతటిదో మాత్రం అర్థం అవుతున్నది.

ఇక్కడి ఈ ప్రమాదం జరగడం ఇది రెండవసారి క్రిందటి సారి 18 నెలల క్రిందట జరిగింది. ఇప్పుడు 44, 45 స్తంభాలమధ్య పని జరుగుతుండగా జరిగితే, అప్పుడు 14, 15 స్తంభాలమధ్య పని జరుగుతూ వుండగా జరిగింది అప్పుడు కూడా ప్రాణనష్టం వుంది.

ఈ జరిగిన ప్రమాదం ఇంజనీర్ల అజాగ్రత్తవల్ల జరిగిందీ అంటే అట్లా జరిగినట్లు కనిపించదు ప్రతి పని నిముషాలకు కొలతలను గురించి జాగ్రత్త పడుతున్నట్లు డివిజనల్ ఇంజనీరు పేర్కొన్నారు. ఆ కారణం చేత ఈ ప్రమాదం ఎట్లా జరిగిందో ఆశ్చర్యంగా వుంది.

ఇప్పుడు జరిగిన ఈ ప్రమాదంవల్ల దాదాపు రు 2 లక్షలు దాకా నష్టం వాటిల్లివుంటుందని అంచనా అయితే ఈ నష్టంకన్నా ఈ సందర్భంలో జరిగిన ప్రాణనష్టం ఎక్కువది. 18 నెలల్లో అగత్యం ఏర్పడుతున్నది.

చేతి వస్తువుల ఎగుమతి

నాల్గవ ప్రణాళిక లక్ష్యం అధిగమించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: భారతి 'హస్తకళల' వస్తువులు ఎగుమతి నాలుగవ ప్రణాళికాంతానికి అంటే 1970-71 నాటికి అనుకున్న 32 కోట్ల రూపాయలకన్నా మెక్కువే కాగల అవకాశాలు కనిపిస్తున్నాయి ఇందుకు అనువుగా అనేక మైన చర్యలను తలపెట్టడం జరిగింది.

3 మాసాలపాటు యీ 'హస్తకళ'ల వస్తువులను ఎగుమతిచేయగల అవకాశాల విషయంలో విస్తృతంగా పరిశోధనలు జరిపిన సంఘం "ఎగుమతిదారుల బృందం" మొక్క దానిని ఏర్పరచి విదేశాలలో కొత్తగిరాకీని సృష్టించి, అక్కడ మార్కెట్‌లలో యీ సరకులకు, పోటీకి తట్టుకోగల అవకాశాలను కల్పించాలని సూచించింది.

మొదటి ప్రణాళిక ప్రారంభంలో 8 కోట్ల రూపాయల మేరకుగల చేతివస్తువుల ఎగుమతి 1964—65 లో 25.8 కోట్లవేరకు పెరిగింది. కొత్త మార్కెట్లకు, ఎగుమతుల పెంపుదలకు కూడా యింకా అవకాశాలు కనపడుతున్నాయి.

హస్తకళల వస్తువుల చేనేత వస్త్రాల, వస్త్ర "టోకుడిపో"లను యేర్పాటుచేసి, ఎగుమతిదారులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని యీ సంఘం సూచించింది.

కేవలం ఎగుమతిదృష్టితోనే 4 ఉత్పత్తి కేంద్రాలను నాలుగవ ప్రణాళికాకాలంలో యేర్పాటు చేయాలనీ, యీ సంఘం సూచించింది.

ఈ కేంద్రాలను పారిశ్రామికవాడం రూపంలో రూపొందించాలి. హస్తకళలో నేర్పరులైన పనివారికి వారి కుటుంబాలకు సంక్షేమ సౌకర్యాలు కల్పించాలి అని, యీ సంఘం సూచించింది.

శిక్షణ, ఎగుమతిదారులకు ఆర్థికసహాయం ముమ్మరం ఏర్పాట్లు చేయాలి. 'హస్తకళల' విషయంలో మార్కెట్ విస్తరణ అవకాశాలను సర్వేచేసి సూచించేటందుకు సంఘాన్ని వేయాలి.

పోతే మేలురకమైన సరకునే ఎగుమతి చేయడానికి నౌకలలోకి 'ఎగుమతి' అవడానికి ముందు 'లక్షణాలు' ఏర్పాటు చేయాలని, యీ సంఘం సూచించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ముడి సరకుల సేకరణ, సాంకేతిక అవసరాల సమీయం యితోధికంగా చేయాలని యీ సంఘం అభిప్రాయపడ్డది.

విదేశాలకు "బహుమతి పొట్లాల" రూపేణా పంపించే యీ హస్తకళ వస్తువుల విలువను 50 రూపాయలనుంచి 150 రూపాయలకు పెంచాలని, విలువైన రాళ్లనగలు చేయడానికి విదేశీవిలాస యోగ్రతీకులకు యిస్తుటికన్నా ఎక్కువ మొత్తంలో అవకాశం కల్పించాలనీ, యీ సంఘం సూచించింది.

—:o:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీలు

వార్తేరు, ఆగస్టు 23: ఈ దిగువవారికి ఆయాశాఖలలో వారి పేర్లు ఎదుట పేర్కొన్న సబ్జక్ట్‌లో డాక్టరేట్ (పి.హెచ్.డి) డిగ్రీలు యివ్వబడినట్లు రిజిస్ట్రార్ ప్రకటన తెలుపుతున్నది.

(1) శ్రీ బి. వి. నరసింహారావు ఎం. ఎస్.సి: న్యూక్లియర్ ఫిజిక్స్‌లో పి. హెచ్. డి.
(2) శ్రీ వి. చలపతిరావు ఎం. ఎస్.సి. జువాలజీలో పి. హెచ్ డి
(3) కుమారి సి. రుక్మిణి. ఎం. ఎస్ సి. కెమిస్ట్రీలో పి హెచ్‌డి.
(4) శ్రీ బి. ఆర్. ఎల్. రావు ఎం ఎస్‌సి. కెమిస్ట్రీలో పి. హెచ్‌డి.
(5) శ్రీ ఎ. ఎస్. ఆర్. అంజనేయులు ఎమ్. ఎస్. సి. కెమిస్ట్రీలో పి. హెచ్ డి.
(6) శ్రీ బి. రాధాకృష్ణ, తెలుగులో పి.హెచ్‌డి.
(7) శ్రీ కె. సూర్యనారాయణమూర్తి ఎం. ఎస్. సి(ఆనర్స్) కెమిస్ట్రీలో పి. హెచ్.డి.
(8) శ్రీ ఎ. వి. కృష్ణారావు ఎం. ఏ.కి ఇంగ్లీషులో పి. హెచ్‌డి.
(9) శ్రీ వి. సత్యనారాయణ ఎమ్ ఎస్‌సి. కి ఫిజిక్స్‌లో పి. హెచ్‌డి.
(10) శ్రీ వి. వి. ఎస్. కామేశ్వరరావు ఎమ్. బి. బి. యస్. కు ఎం. ఎస్ . ఫిజియాలజీ (మెడికల్ ఫ్యాకల్టీ)రిసెర్చి డి యివ్వబడ్డది.

—:o:—

వెన్నిస్, ఆగస్టు 21: వెనస్‌లో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన "కాంచనజంఘ" చలన చిత్రం మొట్టమొదట ప్రదర్శించబడుతుందని నిర్వాహకులు ప్రకటించారు.

ఒకే వంతెనకు సంబంధించిన వానిలో 2 పార్లు ఇరువంటి ప్రమాదం జరిగి ధన నష్టంతో పాటు ప్రాణ నష్టంకూడా సంభవించింది అంటే ఇది ఎందుకు ఇట్లా జరుగుతున్నదో ప్రభుత్వం ఉన్నత స్థాయిలో సాంకేతికులను ఎంపి విచారణ చేయించవలసిన అగత్యం ఏర్పడుతున్నది.

సింహావలోకనం:

కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఆగడం

పాకిస్తానీ నాయకులు కళ్ళుమూసుకు కూర్చుంటామంటే యేమోగాని, ఇటీవల జరిగిన సంఘటన అర్థం వారి దృష్టికి, బుద్ధికికూడా స్పష్టంగా గోచరం అయివుండాలి కార్గిల్ తర్వాత, శ్రీ భుట్టోను ఢిల్లీకి రావడాన్ని తర్వాత భారత దేశం వైఖరి, అర్థం ఏమిటో వారికి తెలిసివుంటుంది భారత దేశం ఇక ఓపికపట్టదలచుకోలేదు వ్యవహారం ఏమిటో తేల్చుకుందాము అన్న స్థితిలోకి వచ్చింది కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేసే అల్లకల్లోలాలను ఇక ఎంతమాత్రం సహించదలచుకోలేదు.

అయితే పాకిస్తాన్‌కు యీ విషయం గట్టిగా అర్థం అయిందా అనిపిస్తుంది. అది అనుమానమే. కాని ఈ దుండగుల విషయంలో భారతదేశం ఏమాత్రం "ఏపరి" వుండడానికి వీలులేదన్నది విశదంగా కన్పిస్తున్నది. సుశిక్షితులైన పాకిస్తానీ దుండగీండ్రు తన సరిహద్దులను అతిక్రమించి కాశ్మీర్‌మీద పడుతూవుంటే భారతదేశం చూస్తూ ఊరుకో గల్గడం అన్నదే ఇక్కడలేదు. అదేవిధంగా యుద్ధ విరమణ సరిహద్దులమీదుగా పాకిస్తాన్ సైన్యాలు తుపాకులు రుళిపిస్తూవుంటే, శతఘ్నులు మ్రోగిస్తూ వుంటే, భారతసైన్యం చేతులు ముడుచుకొని కూర్చోవడం కూడా పడేవిషయంకాదు.

శ్రీ ఇంద్రమల్ హోత్ర

కూర్చుంటారని పాకిస్తాన్ అనుకోవడం భ్రమ అనే చెప్పాలి.

ఇప్పుడు దేశంలో పాకిస్తాన్ సంగతిఏమిటో గట్టిగా ఒక పట్టుపట్టి చూడాలని దేశంలో ఆందోళన సాగుతోంది అంటే, దానిని యీ పరిస్థితి, యీ ప్రకరణము దృష్ట్యా మదింపు చెయ్యాలి. భారతదేశంమీద తన ఇష్టం వచ్చినట్లు, ప్రతిక్రియ అంటూ ఎరుగని విధంగా బలప్రయోగం చేస్తూ, చెలగాటం ఆడవచ్చుననే ఒకభావం పాకిస్తాన్‌లో పెరిగిపోయింది. అందువల్ల భారతదేశంలో అందరూ ఇప్పుడు ఆ మంకుభావం పాకిస్తాన్ తలలోంచి ఊడిపోయేట్లు చెయ్యాలన్న ధోరణిని చూపిస్తున్నారు. భారతదేశం మనస్థితిని ఇప్పుడు యీవిధంగా వుంది. రావల్‌పిండిలో కూర్చుని పాకిస్తాన్ విధానాలను నిర్ణయించే పెద్దలు యీ సంగతిని ఇట్లా అని స్పష్టంగా గ్రహించవలసి వుంటుంది. రెండు నెలలు తిరక్కముందే రెండుసార్లు "అమాత విధానాన్ని" ప్రదర్శించడం 'అతి'కి పోయి వ్యవహరించడంగానే అర్థం చేసుకోవలసి వుంటుంది.

* * *

కాశ్మీర్‌లో పాకిస్తాన్ ప్రమాదాన్ని భారత్ ఎదుర్కొన్నవద్ధతిలో దోషాలు లేనవడానికి లేదు. కొన్ని అల్పదోషాలు, కొన్ని అంత అల్పం కాని దోషాలు జనం మనస్సుల్లో కూడా ఇందును గురించి కొన్ని అనుమానాలు వున్నాయి. అయితే ఇప్పుడు యీ పరిస్థితిలో భారత ప్రభుత్వం 'మాంచి' చాకచక్యంతో, నేర్పుతో, లాఘవంతో వ్యవహరించిందని ఒప్పుకొని తీరవలసి వుంది. కచ్‌వ్యవహారం నాటికన్నా ఇప్పుడు మంచినేర్పు, మంచి హుందా భారత ప్రభుత్వం చేతుల్లో ద్యోతకం అయినాయి. అయితే ఏమి లాభం? ఎప్పుడూవున్న గ్రహణమే వీటికి కూడా పట్టింది. చేసిన నిర్ణయాలను ప్రవర్తించడంలో ఆ నేర్పు కనపడలేదు. ఫలితాలనుగూర్చి చెప్పుకొనడం విషయంలో కూడా ఇదేదోషం వుంది. అందువల్ల వాటి గొప్పతనం ప్రశస్తికిరాలేదు. ఇక్కడ విషయం ఒకటి, విషయ వ్యక్తీకరణం తీరు ఒకటి అయిపోయినాయి. ఈ వ్యక్తీకరణ తీరు లేక రీతి విషయానికి విరోధి అయి పోయింది.

పార్లమెంటు ప్రారంభం అయినరోజు వుంది. ఆరోజున జనసంఘంవారు ప్రదర్శనలు జరిపారు. పెద్ద ఊరేగింపు లేచిరాశారు. తెల్లవారేసరికి మన జవానులు కార్గిల్ స్థావరాలను తిరిగి వశపరచుకున్నారు. ఈ వార్త ప్రభుత్వానికి అందింది. ప్రభుత్వం దాన్ని కొంత తడవుగా గోప్యంగాదాస్తూ కూర్చొన్నది. ఈ వర్తమానాన్నేగనుక ప్రభుత్వం పార్లమెంటుకు చెప్పివున్నట్లయితే, అప్పుడు పార్లమెంటులోనేగాక, దేశంలో కూడా ఉత్సాహం వెల్లివిరిసేది. దానివలితం బ్రహ్మాండంగా వుండేది. అప్పుడు 'కాషాయురంగు' టోపీల వారి ఉప్పొంగు పదిలవుండేది. ఎందుచేత ప్రభుత్వం అట్లా చేసిందో, వారికే తెలియాలి. ఆ వార్త కార్గిల్ సంగతిని బయటికి పొక్కనేలేదు. అట్లా అట్టేపెట్టుకు కూర్చుంది. ఆలోగా పాకిస్తాన్ రేడియో ఆ సంగతిని ప్రపంచం అంతకు ప్రసారం చేసింది. ఆ రేడియో ఆ పని చేయకపోతే భారత ప్రభుత్వం ఊరుకోవారనాడుగూడా ఆ సంగతిని చెప్పేది అనేవాళ్లు కొందరు వున్నారు.)

దీనితోడు రక్షణమంత్రి ప్రకటన, ఆ ప్రకటన రచనాపద్ధతి ఏమీ బాగుండలేదు. రక్షణమంత్రి 'వాచకం' బాగుండలేదు. శ్రీ చవాన్‌గారి కంటం గంభీరమైంది కాదు. దుర్బలమైంది. ఏ ఒక్క పాత్రాగ్రాహుని తడుముకోకుండా ఆయన చదివింది లేదు. గోవా సంగతి అయితే శ్రీ చవాన్ గర్జించి వుండేవారని పార్లమెంటుతాలూకు సెంట్రల్ హాలులో కొంతమంది విసుర్లు కొట్టారు. అది న్యాయం కాదు. అట్లా అనడం పద్ధతికూడా కాదు. అయితే దేశంమాత్రం తనకు రక్షణమంత్రి అయినవ్యక్తి, కాశ్మీరువంటి ముఖ్యవిషయాన్ని గూర్చి స్పష్టంగా, దక్కంగా, గట్టిగా మాట్లాడడం లేదనని వాంఛిస్తుంది. అది సహజం. అందులో తప్పులేదు.

లోక్‌సభలో కచ్‌చర్చ జరిగింది. ప్రధాని శాస్త్రి చర్చకు సమాధానం ఇచ్చారు. ఆ సమాధానం కూడా పాకంలో పడలేదు. సభలో 500 మంది సభ్యులు, వారిలో అరడజను మంది కొంతగోల చేశారు. అందుకు ప్రధాని తబ్బిబ్బుకావడము ఏమీ బాగుండలేదు. అందులోను కచ్‌బాడవలో కొంత ప్రాంతంలో పాకిస్తానీ గస్తీలుకొట్టడానికి పాకిస్తాన్‌కు వదిలిపెట్టాము అనడం అసలే బాగుండలేదు. అంతర్జాతీయ స్థాయిగల్గిన ఒక ట్రిబ్యునల్ ముందుకు ఈ సంగతి పోతున్నదాయె! అప్పుడు పాకిస్తాన్ యీ అన్నమాటలను తనకు అనుకూలంగా ఉపయోగించుకోగల పద్ధతికి యీ మాటలు అస్కారం ఇస్తున్నాయి.

* * *

పోతే స్వరన్‌సింగ్, భుట్టో సమావేశం రద్దు కావడం సంగతివుంది. ఇప్పుడు ఆ విషయాన్ని గూర్చి విడమరచి చెప్పడం అనవసరం. కాని ఇక్కడ రెండు ముఖ్యవిషయాలను మాత్రం చెప్పుకొనితీరాలి.

పాకిస్తాన్ విదేశాంగమంత్రిని ఢిల్లీకి మంతనాలకోసం రావద్దని చెప్పడం జన భావానికి సంబంధించినంతవరకు బ్రహ్మాండంగా వుంది. ఎందుకో చెప్పనవసరంలేదు. కాశ్మీర్‌లో ఒక మూల పాకిస్తాన్ అఘాయిత్యం నడుస్తూ వుండగా, భుట్టోకు ఢిల్లీ స్వాగతాలు ఇవ్వడం, విందులు ఆరగింపచేయడం మొదలైనవన్నీ అసహ్యంగా కన్పిస్తాయి. చాలామంది అభిప్రాయం ఇదేవిధంగా వుంది.

అయితే ఇక్కడ కూడా కొంతమంది వున్నారు. వాళ్ళు విదేశాంగనీతి నిపుణులు. భుట్టోను ఢిల్లీకి రావద్దనడం రాజకీయంగా అంత మంచి ఎత్తు కాదేమోనని వీరి అభిప్రాయం. ఇందుకు సంబంధించిన నిర్ణయం జరుగుతూవున్న సందర్భంలో, అందుకు సంబంధించిన సర్వవిషయాలు సమగ్రంగా ఆలోచించడం జరగలేదని వీరు అంటారు. సమగ్రంగా—అంటే, యీ నిర్ణయాన్ని చెయ్యడంవల్ల అంతర్జాతీయంగా ఎటువంటి అభిప్రాయం కల్గుతుందో, రాయబారి వర్గాలవారు ఏమనుకుంటారో, రాజకీయంగా ఎటువంటి పరిణామాలు తెస్తుందో—ఇటువంటి ఆలోచనలు అప్పుడు జరగలేదని, ఈ మాటలో ఎంత నిజం వున్నదో ఇప్పుడు తేల్చడం కష్టం. కాని ఇక్కడ నిజం అని చెప్పతగ్గ విషయం ఒక్కటి వుంది. భుట్టో—స్వరన్‌సింగ్ సమావేశం రద్దు ఆలోచన విదేశాంగశాఖలోంచి రాలేదు. శ్రీ నందాసుండి, శ్రీ చాగ్లా నుండి వచ్చింది.

జరిగిన నిర్ణయం ఏమిటో జరిగింది. ఇప్పుడు పాకిస్తాన్ దీన్ని గురించి యేవిధంగాను చేయగల్గింది ఏమీలేదు. అసలు ఇప్పుడు ఢిల్లీకి రావడానికి భుట్టోకే పెద్దగా ఇష్టం లేదని విన్పిస్తుంది.

పోతే పాకిస్తాన్ దుండగులపై పడిపిస్తున్న సైనిక చర్యలను గురించి, పాకిస్తానీ అఘాయిత్యాన్ని గురించి ప్రపంచం అంతటా చాటడాన్ని గురించి శ్రద్ధవహించవలసిన విషయం. ఇవి రెండు వేరువేరు విషయాలుకావు. ఒక నాణెం వుంటే, దాని యొక్క చిత్తు, బోసు వంటివి. ఈ విషయం గ్రహించబడింది. మిత్రరాజ్యాలకు యీ వ్యవహారాన్ని గురించిన అన్ని సంగతులు నివేదించబడుతున్నవి. అయితే యీ చేస్తున్నది చాలదని కొందరు అంటున్నారు. కాశ్మీర్‌పట్ల పాశ్చాత్య రాజ్యాల వైఖరి యేమిటో మనకు తెలిసిందే. అమెరికా బ్రిటన్‌లో పెద్ద ఉద్యమం పద్ధతిలో దవుత్యస్తాయి ప్రచారం నడిస్తేనేగాని ఇక్కడ పని జరుగదు. బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధాల కార్యాలయం అధికారి ఒకరు వున్నారు. ఆయన పేరు శ్రీ పిక్కర్డ్. ఆయన ఇటీవల వాషింగ్టన్‌కు వెళ్లివచ్చారు. విందుకువెళ్ళి వచ్చారా అని ఢిల్లీ అగబ్బు అధికమైంది. ఇటువంటి సంగతులనుబట్టిచూచినా, మన దవుత్యస్తాయి ప్రచారం ఎంతఇదిగానేగాలో స్పష్టంగా తెలిసిపోతున్నది.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో.)

పార్లమెంటు హక్కులు నిర్వచించే శాసనం

ఎం. పి. ల స్వేచ్ఛాపరిరక్షణకు అవసరమని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 23: పార్లమెంటు ఉభయ సభల అధికారాలను, హక్కులను, రక్షణలను నిర్దిష్టంగా నిర్వచించే శాసనం అవసరమని శ్రీయస్. సి ఛటర్జీ మరి ఐదుగురు పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడి సూచించారు.

వారునిన్న ఒకప్రకటనచేస్తూ ఇలా పేర్కొన్నారు: భారతపార్లమెంటు సభ్యులకు బ్రిటిష్ పార్లమెంటు సభ్యులనుభవించే హక్కులు ఉన్నాయని మన రాజ్యాంగం పేర్కొన్న సరళి సంతృప్తికరంకాదు.

నిర్దిష్టమైనట్టి ఏ నేరాన్ని ఆరోపించకుండానే, పార్లమెంటు సభ్యుడి స్వాతంత్ర్యాన్ని హరించి, ప్రభుత్వం అతనిని కారాగారంలో తన ఇష్టానుసారంగా నిర్బంధించే పక్షం, పార్లమెంటు సభ్యులకు సహజంగా ఉన్న వాక్స్వాతంత్ర్యం అనే దానికి అర్థంలేదు.

ఈ ప్రకటనపై శ్రీ ఛటర్జీతోపాటు శ్రీ హెచ్. వి. కామత్ (పి. యస్. పి), శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూనిస్టు) శ్రీ అటల్ బిహారివాజపేయి (జనసంఘం), శ్రీ యస్. యమ్. బెనర్జీ (స్వతంత్ర సభ్యుడు), శ్రీ మధులిమాయె (యస్.యస్.పి.) సంతకాలు చేశారు.

ఆ ప్రకటనలో యింకా యీలాఉన్నది: ప్రభుత్వాధికారులంతో కొందరి అవినీతినిబయటపెట్టాలని సంకల్పించాడన్నో, లేక ప్రధాన మైన ఒకసమస్యపై మంత్రివర్గాన్ని అశిక్షం సించనున్నాడనోభావించి పార్లమెంటు సభ్యుడిని నిర్బంధంలో ఉంచడానికి రక్షణ నిబంధనల వంటి వాటిని ఉపయోగించడం జరుగుతుందనేది ఇంగ్లండులో ఊహించడానికి కూడా వీలులేని విషయం.

"ఇటీలల ఉత్తరప్రదేశ్‌కో శాసనసభకు న్యాయస్థానానికి మధ్య ఉత్పన్నమయిన శోచనీయమైన వివాదం దృష్ట్యా కూడా శాసన సభ్యుల హక్కులను నిర్వచించే శాసనం అవసరమని తేలుతున్నది."

కాశ్మీర్ పరిస్థితి

శాస్త్రి, మజరోవ్ చర్చలలో ప్రముఖంగా ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: సోవియెట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కె. టి. మజరోవ్ నాయకత్వానగల సోవియెట్ ప్రతినిధి వర్గానికి, భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి మధ్య నిన్న యిక్కడ 90 నిముషాలసేపు జరిగిన చర్చలలో కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ చర్యలు ఫలితంగా ఏర్పడిన పరిస్థితి ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చినట్లుతెలిసింది.

ప్రధానిశాస్త్రి కాశ్మీర్ పరిస్థితిని గురించి సాకల్యంగా వివరించారు. భారత్ వైఖరిని సోవియెట్ ప్రతినిధివర్గం అవగాహన చేసుకొన్నది. ప్రస్తుత పరిస్థితిపట్ల ఆ ప్రతినిధి వర్గం ఆందోళనను వెలిబుచ్చింది.

శ్రీ మజరోవ్ అంతకుముందు రష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలసుకొని 45 నిముషాలసేపు మంతనాలు జరిపారు. విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో కూడా ఆయన సమావేశమైనారు. కాశ్మీర్‌పై సోవియెట్ వైఖరి మారదని ఆయన పునరుద్ఘాటించారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: ఆగస్టు 24 మంగళవారం మధ్యాహ్నం 11—15 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది 25 బుధవారం తెలవారుజామున 7—44 గంటలవరకు తిథి మంచిది; తరువాత మంచిది కాదు. మధ్యాహ్నం 11—30 గంటలవరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. ప్రయాణాలకు: ఆగస్టు 24 మంగళవారం మధ్యాహ్నం 11—15 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. (మధ్యాహ్నం 2—15 గంటలవరకు స్థిరయోగం సామాన్యం. తరువాత వర్ధమాన యోగం మంచిది) 25 బుధవారం తెలవారుజామున 7—44 గంటలవరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం 11—30 వరకు నక్షత్రం మంచిది. (మాతంగ యోగం మంచిది) తరువాత మంచిదికాదు (రాక్షసయోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

24-8-1965 మంగళవారం

(శక సం 1887 భా దపద 2
మేషం

వృత్తి వ్యాపారాల్లో ఆదాయంకంటే అడావుడి అధికంగా ఉంటుంది. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. బంధువుల వ్యవహారాల్లో ఇదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. సాటివారితో గౌరవం లభిస్తుంది. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వ్యాపారంలో మీ అభిప్రాయాలు సరియైనవి అని ఋజువు కావడంవలన అధికారాయంతో పాటు ఆత్మ విశ్వాసం కూడా లభిస్తుంది. వృత్తిలో కొత్తవారి పోటీ యెదుర్కోవలసి వస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీకు ముందుందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉంటాయి. బంధువుల నిమిత్తం శ్రమపాందవలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

మీకు ముందుందు లాభించే వ్యవహారాల మీద మీ శ్రద్ధను కేంద్రీకరించడంవలన ప్రస్తుతపు వ్యవహారాల్లో తగినంత ప్రయోజనాన్ని పొందలేక పోవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులకు అనుకూలంగా ఉండదు.

మీనం

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిష్టాలు చీలిపోవడంవలన మీ అభివృద్ధి మార్గం నిష్కంటకం కాగలదు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

—మహేష్

లేఖలు

పెరుగు, పాలు కల్తీ: విజయవాడ ఆరోగ్యశాఖ నిబ్బంది అశ్రద్ధ

అయ్యా,

విజయవాడ మున్సిపాలిటీ ఆరోగ్యశాఖ విధానాన్ని పరిశీలిస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. పెరుగు, పాలు అమ్మేవారి అక్రమాలను సహి

దురాక్రమణ సాగితే ఎదురుదెబ్బ తీస్తాం

పాకిస్తాన్‌కు ప్రధాని హెచ్చరిక

న్యూయార్క్, ఆగస్టు 23 :

పాకిస్తాన్ తన దురాక్రమణను కొనసాగించినట్లయితే భారత దేశం తన దళాలను రక్షణకు మాత్రమే పరిమితం చేసుకొనకుండా, ఎదురుదెబ్బ తీయగలదని భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు.

న్యూయార్క్ టైమ్స్ ఢిల్లీ విలేకరికి యిచ్చిన యింటర్వ్యూలో శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, భారతదేశం ఎల్లకాలం పాకిస్తాన్‌ను తన భూభాగంనుంచి గెంటివేస్తూ వుండబోదని, కరాచీ దురాక్రమణ కొనసాగినట్లయితే, తమ పోరాటాన్ని అవతలివైపుకు విస్తరించవలసి వుంటుందని, అయితే ఇదంతా పాకిస్తాన్ చర్యలపై ఆధారపడి వుంటుందని అన్నారు.

భారత్, పాకిస్తాన్‌లు నేడు యుద్ధానికి అతిచేరువలో వున్నాయని, దేశవిభజన తర్వాత ఇంతటి వాతావరణం ఎన్నడూ నెలకొనలేదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ మూడు నాలుగు వేలమంది సాయుధ అతిక్రమణదారులను కాశ్మీర్‌లోకి పంపినదగ్గర, కచ్‌ఒప్పందం కుదిరిన అనతికాలంలోనే ఈ చర్యకు అది దిగినందు కాశ్మీర్‌పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని ఆయన ఆరోపించారు.

కాశ్మీర్‌కు గురించి పాకిస్తానీయులకు గొంత వ్యతిరేకమైన అభిప్రాయం భారతదేశానికు వున్నట్లు 1964 అక్టోబర్‌లో జరిగిన అయూబ్‌ఖాన్‌లో సంతనాలు జరిపినప్పుడు తాను స్పష్టం చేశానని, ఉభయ దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి ఒక్కొక్క సమస్యనే పరిష్కరించవలసి వుందని తాను సూచించానని, ఆయన తెలిపారు. అయూబ్‌ఖాన్ ఇందుకు అంగీకరించారన్న అభిప్రాయం తనకు కలిగినది, కాని దీనిలో ఆయన సంతుష్టి చెందలేదని భావించవలసి వస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

కాశ్మీర్‌లో ఆంతరంగిక విప్లవం చెలరేగినట్లు అభిప్రాయాన్ని ప్రపంచ ప్రజలకు కలగజేసి, భారత్ తనవైపుకాని మార్చుకొనే ఉద్దేశంతో పాకిస్తాన్ ఒత్తిడి తీసుకొని రావడం పాకిస్తాన్ కప్పిస్తున్నదని ఆయన అన్నారు.

ఎత్తున గెరిల్లాయుద్ధాన్ని ప్రారంభించి సైనికంగా కాశ్మీర్‌ను స్వాధీనపరచుకోవాలని కూడా పాకిస్తాన్ భావించి వుండవచ్చని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రితో తమ ప్రతినిధి జరిపిన ఇంటర్వ్యూను 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక నేడు ప్రచురించింది.

శ్రీ చతుర్భుజ్ శర్మ రాజీనామా

లక్నో, ఆగస్టు 23 : శ్రీ చతుర్భుజ శర్మ తమంత తాముగా రాజీనామా ఇవ్వలేదనీ, ముఖ్యమంత్రి పంపిన మీద తాము దానిని స్వీకరించామనీ, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథ్ దాస్ పత్రికల వారితో చెప్పారు.

ఒక భారతీయ ఇంజనీరు భార్య అయిన అమెరికన్ మహిళ శ్రీ శర్మను గురించి గత జూన్ నెలలో సైనిటాల్‌లో చేసిన వ్యాఖ్యలు సంబంధించిన వివాదానికి, ఈ రాజీనామాకు సంబంధం లేదని శ్రీ దాస్ అన్నారు.

ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగించదలచారా అని అడుగగా "ఆ ఫిర్యాదు లేఖ నా వద్ద ఉన్నంత వరకూ ఆ విషయం నేను ఆలోచించ వలసి ఉంటుంది. ఈ వ్యవహారంలో ఉన్న న్యాయ సంబంధమైన విషయాన్ని కూడా పరిశీలించాలి" అని శ్రీ దాస్ చెప్పారు.

సరిహద్దుల్లో చైనా సంచలనం లేదు

న్యూఢిల్లీ ఆగస్టు 23 :

పాకిస్తాన్ ఇటీవల భారత సరిహద్దుపై అతిక్రమణలను ప్రారంభించిన పిమ్మట, "సరిహద్దులో చైనీస్ సైన్యాల సంచలనమేమీ కనిపించలేదు" అని శ్రీ చవాన్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ లోక్‌సభలో అన్నారు.

కచ్‌సరిహద్దులో సంఘర్షణలను పాకిస్తాన్ ప్రారంభించిన తదుపరి ఇటీవలి వారాలలో చైనీస్ సైనిక సంచలనమేమైనా కనిపించిందా అని శ్రీ ఒ. యల్. బెర్వా ప్రశ్నించారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గంలో మార్పులు

సూర్యాఢిల్లీ, ఆగస్టు 23 : భారతి కమ్యూనిస్టుపార్టీ (మితవాదులు) కేంద్ర కార్యదర్శి వర్గంలో కొన్ని మార్పులు సంభవించగల సూచనలు కన్పిస్తున్నాయి

పార్టీ జాతీయమండలి మూడవ రోజైన నిన్న సంస్థ వ్యవహారాలను గురించి, చర్చ జరిపింది. బొంబాయి మహాసభలో రూపొందించిన విధానాలకు అనుగుణంగా కేంద్ర కార్యదర్శి వర్గం వ్యవహరించడంలేదని శ్రీ భూపేష్‌గుప్తా చేసిన ఆరోపణను ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని ఈ చర్చలు జరిగాయి. కేంద్ర కార్యదర్శి వర్గంనుంచి, కేంద్ర కార్యనిర్వాహక వర్గంనుంచి వైదొలగ గలనని శ్రీ గుప్తా బెదరిస్తూ అందజేసిన మెమొరాండాన్ని, దానికి కార్యదర్శివర్గం అందజేసిన సమాధానాన్ని మండలి పరిశీలించింది.

కేంద్ర స్థాయిలో మరింత శక్తివంతమైన నాయకత్వం వుండాలని చర్చలో పాల్గొన్న సభ్యులు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

వ్యక్తిగతంగా వ్యవహరించే ధోరణి పెరుగుతున్నదని కొందరు విమర్శించారని. సంస్థను నిజమైన ప్రజా పక్షంగా చేయడం కోసం సమిష్టి కృషి వుండాలని వారు స్పష్టంచేశారని కూడా తెలియవచ్చింది.

ఈ చర్చ ఫలితంగా కేంద్ర కార్యదర్శివర్గం నిర్మాణంలో కొన్ని మార్పులు జరగవచ్చునని తెలుస్తున్నది. ఈ మార్పులదృష్ట్యా రాజీనామాను ఉపసంహరించ వలసిందిగా శ్రీ గుప్తాను కోగలరనికూడా తెలిసింది.

కాశ్మీర్ పరిస్థితిని గురించికూడా జాతీయ మండలి నిన్న చర్చించి, లంగ్లో అమెరికన్ల చర్యలపట్ల సమితి పరిశీలకుల పాత్రపట్ల అప్రమత్తంగా వుండవలసిన అవసరం కలదని అభిప్రాయపడింది.

మండలిలోనికి మరి నలుగురి సభ్యులను (గ్రీయుతులు ఎస్.కారదేవ్‌బర్మన్, మోహన్ చాటర్జి, మొహిత్‌సేన్. డి. పి. సిన్హా) కో ఆప్ట్ చేసుకొన్నారు. దీనితో సభ్యులసంఖ్య 100 కు పెరిగింది.

కేంద్ర లేజిస్లేటివ్ సంఘంలో శ్రీ టి. బి. విటల్‌రావు స్థానే శ్రీ ఆదినారాయణరెడ్డిని నియమించారు. శ్రీ విటల్‌రావు ఇటీవలనే మృతి చెందారు.

సాదిక్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

బల ప్రయోగంతోనే ఎదుర్కొంటాం" అని శ్రీ సాదిక్ చెప్పారు.

శ్రీ సాదిక్ యింకా ఇలా అన్నారు : "పోరు విరమణ రేఖను పాక్ మూకలు దాటి రావటం పట్ల మన బాధ్యతేమీ లేదని పాకిస్తాన్ చెబుతున్నది. అంతేగాక రాష్ట్రంలో లిరుగుబాటు చెలరేగిందని చెప్పటానికి కూడా పాకిస్తాన్ నిరర్థకమైన ప్రయత్నం చేస్తున్నది."

"సిగ్గులేకుండా పాకిస్తాన్ సాగిస్తున్న ఈ మోసపు బూటకపు కార్యకలాపాలు ప్రపంచానికి పూర్తిగా తెలిసి పోయాయి. గ్రామస్థుల వేషంలో ఉన్న ఈ పాక్ దుండగులు, నిజానికి పాకిస్తాన్ సైన్యాలేనని మన ప్రజలకు స్పష్టంగా తెలుసు."

"దుండగులను సకాలంలో కనిపెట్టి, వారిని తరిమి కొట్టటానికి తక్షణ చర్యలు గైకొనటం వల్ల శత్రు వర్గాలు చెదిరి పోయాయి. వారిని వెనక్కి తరిమి వేయటం జరిగింది. భారత దళాలతో సంఘర్షణను తప్పించుకోటానికి వారిప్పుడు అడవులలో దాక్కుంటున్నారు."

"కొద్ది రోజులలోనే, మన సైన్యాలు, పోలీసు పరిపాలనా సిబ్బంది, అందరికూ మించి ప్రజలు, వారికి తగిన శాస్తి చేస్తాయి."

అయితే శత్రువు విజయితీ కలవాడనీ, విశ్వాస ఘాతకుడనీ, అందువల్ల చేసిన దానికి సంతృప్తిపడి ఉండరాదనీ ఆయన హెచ్చరించారు.

సంతాన హీనులకు ఆశాకిరణం

బర్మింగ్‌హామ్, ఆగస్టు 22— స్త్రీలలో మాతృత్వపు గుణాన్ని కలుగచేసే ఒక మందును కనుగొనడంలో డాక్టర్ ఆర్థర్‌కూక్ నాయకత్వంలో పనిచేసే సంఘం కొంత లబ్ధిపొందిని సాధించింది. పోర్ట్ ఫెడరేషన్ యిచ్చే 53000 పౌండ్ల సహాయంవలన ఈ మందును మీరు మరింత శక్తివంతంగా తయారు చేయటానికి కృషి చేస్తున్నారు.

గెనోడా ట్రాఫిన్ అనే జీవ ధాన్ని మరింత శక్తివంతంగా తయారు చేయటంలో వీరు తమ కృషిని కేంద్రీకరించారు. చనిపోయిన వారి శరీరం లోనికి ఒకప్రస్తుపుల ద్వారా తయారయిన ఈ మందు విషయంలో మరి కొన్ని నూతన పరిశోధనలు సాగిస్తున్నారు.

తాము సాగిస్తున్న పరిశోధన నిజయవంతమై నడనేదానికి నిదర్శనంగా తమ మందును వాడిన 10 మంది గొడ్రాలు స్త్రీలు సంతానవతులైనారని వారు ప్రకటించారు.

అయితే ఈ మందును 'సింతటిక్' రూపంలో తయారు చేయటానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది.

కాశ్మీర్ లోయలో పాక్ దాడులు

భారత దళాల ప్రతిఘటన

శ్రీనగర్, ఆగస్టు 23 :

కాశ్మీరు లోయలో నిన్న రాత్రి పాక్ సాయుధ మూకలు రెండుసార్లు దాడి జరపగా, భారత భద్రతా దళాలు త్రిప్పికొట్టినవని అధికార ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

రెండు సందర్భాలలోనూ, పాక్ అక్రమ ప్రవేశకులు మరతుపాకులను, తేలిక రకపు మరతుపాకులను ఉపయోగించారని అయన చెప్పారు. ఒక పాక్ అక్రమ ప్రవేశకుణ్ణి వధించడం జరిగిందనీ, భారత్ వైపు నష్టమేమీ సంభవించ లేదనీ ఆయన అన్నారు.

ఇక్కడకు 34 మైళ్ల దూరంలో ఉన్న యూస్ మార్గ్ ప్రాంతంలోని ఒక పోలీసు చౌకీపై మొదటి దాడి జరిగింది. భద్రతా దళాలు దానిని సమర్థంగా ఎదుర్కొని, ఉధృతంగా కాల్పులు జరపగా, దుండగులు అడవులలోకి పారి పోయారు.

పోరు దాదాపు అయిదు గంటల పాటు సాగింది.

తోయరు వాయవ్యంగా ఉన్న ఒక వంతెన సు సంరక్షిస్తున్న భద్రతా దళాలపై రెండవ దాడి జరిగింది. ఈ దాడిని కూడా భద్రతా దళాలు త్రిప్పి కొట్టాయి. పాక్ ముష్కరులు పలాయనం చిత్తగించారు. ఒక వ్యక్తి వధింప బడ్డాడు. ఈ పోరు కూడా అయిదు గంటల సేపు సాగింది.

త్రిపుర సరిహద్దుల్లో పాక్ ఆగడాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: గత 18 మాసాల కాలంలోను, తూర్పు పాక్ సరిహద్దులో త్రిపుర ప్రాంతాలను పాకిస్తానీ దుండగులకు గురియైన సరిహద్దు స్తంభాలవివరాలు యిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్ నేడు "మొత్తం పాకిస్తానీలు 46 స్తంభాలు తొలగించారనీ 58 సరిహద్దు స్తంభాలను పాడు చేశారనీ చెప్పారు.

ఆస్సాం— పాక్ సరిహద్దుతో కూడా అడపాతడపా యీ ఘాతుక చర్యలు జరుగుతున్నట్లు వివరాలు వస్తున్న అంత ముమ్మరంగా లేదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ సరిహద్దులలో కూడా పాకిస్తానీలు గత మే 12 వ తేదీన చాలా అంతర్జాతీయ సరిహద్దు గుర్తులైన స్తంభాలను తొలగించినట్లు మే 26 న దానిపై పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలిపినట్లుగా విదేశాంగమంత్రి చెప్పారు.సరిహద్దు దళాలను అప్రమత్తులై ఉండమని ఆదేశించడం జరిగిందని మంత్రి అన్నారు.

నాశనం చేయబడిన 12 స్తంభాలలో 11 తిరిగి ఏర్పాటు చేయబడ్డాయని ఒక అనుబంధ ప్రశ్నకు ఆయన జవాబిస్తూ చెప్పారు. బదే పాకిస్తాన్ యీ వేరాలను ఒప్పుకోకపోగా వీటిని భారతదుండగులు చేశారని కూడా కొన్ని సార్లు ప్రత్యారోపణలు చేశారని మంత్రి జవాబు చెప్పారు.

శ్రీ రంగా వేసిన ప్రశ్నకు జవాబులిస్తూ పాకిస్తాన్ వీటి విషయంలో యిచ్చిన సహకారాన్ని మంచితనాన్ని యివ్వడం లేదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

—:o:—

అలీఘర్, ఆగస్టు 22 : అలీఘర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని చంపాలని ప్రయత్నించాడని ఆరోపించబడిన మరొక విద్యార్థి అలీఘర్ నగరంలో విచారణాధికారి న్యాయస్థానానికివచ్చి పోలీసులకు లొంగిపోయాడు.

పాక్ దుండగులవధ

(1 వ పేజీ తరువాయి)

జరిపి, దాడిని భగ్నం చేసి, పాక్ సైనికులకు బాగా జనష్టం కలిగించగా, వారు పోరు విరమణ రేఖ దాటి వెళ్ళి పోయారు.

ఈ సంఘర్షణలో ఒక నాన్ కమిషన్డ్ ఆఫీసర్‌తో సహా 14 మంది పాక్ సైనికులు మరణించారు. వీరుగాక, మరొక ముప్పయి అయిదు మంది మృత దేహాలను పాక్ సైనికులు మోసుకొని పోవటం కనిపించింది. ఈ పోరులో మరొక 25 మంది గాయపడి ఉంటారని అంచనా వేశారు.

ఠజౌరీ రంగంలో ఒక గ్రామానికి, ఆగస్టు 22న పాకిస్తాన్ దుండగులు నిప్పు పెట్టారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారత భద్రతా దళాలు అక్కడకు హుటాహుటిన వెళ్లటంతో, అక్కడ టూటీలు, గృహ దహనాలు సాగిస్తున్న 40 మంది పాక్ ముష్కరులు దిగ్భ్రాంతులైనారు.

భారత భద్రతా దళాలు కాల్పులు జరగగా, పాక్ మూకలు కకావికలై పారిపోయారు. ఈ సంఘర్షణలో 12 మంది పాక్ దుండగులు మరణించారు.

భద్రతా దళాలు గ్రామస్థులకు ఆ వెంటనే చేయగల సహాయం అంతా చేశారు. పాక్ దుండగులు పెట్టిన నిప్పువల్ల గ్రామస్థుల ఆస్తులకు చెప్పుకోదగ్గ నష్టమే సంభవించింది.

ఆగస్టు 21న ఉత్తర రంగంలో భారత గస్తీ దళాలకు, పాక్ మూకలకు చిన్న ఎత్తు సంఘర్షణ జరిగిందనీ, ఆరుగురు ముష్కరులు సంఘర్షణలో మరణించారనీ కూడా వార్తలు అందాయి. ఒక లేక రకం మరతుపాకి, ఒక రైఫిల్ మరికొంత మందుగుండు సామగ్రి స్వాధీనమైంది.

సివిల్ సర్వీస్ కర్తవ్యం

(1 వ పేజీ తరువాయి)

కున్నంత చెడ్డదిగాచేస్తారు. ఏది ఏమైనా ఆగస్టు సివిల్ సర్వీస్ కమిషన్ అవార్డుకింద ఇప్పటికి వచ్చిన ఫలితాలకు సమకూరే ధనమీదనే చాలా విషయాలు ఆధారపడి ఉంటాయని చెప్పారు.

రెవెన్యూ సమస్యల విషయంలో గిట్టుబాటు పరిష్కారం సాధించేందుకు ప్రయత్నించవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తిచేశారు. గత్యంతరం లేనప్పుడు కొత్త పన్నులు ప్రవేశపెడుతూ శాసనాలను పాటూ పాటినిలిచేందుకు ఎటువంటి ప్రయోజనం లేదని ముఖ్యమంత్రి అన్నారు. వాస్తవ ప్రణాళికలు అమలులో ప్రజలు చిన్న మొత్తాల పొదుపు పథకములో పిరిగా పాల్గొనగలరని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సమాజంలో చైతన్యాన్ని రేకుకుపట్టేందుకు ప్రయత్నించటం అత్యంత అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో అధికారులు దీక్షతో కృషి చేయటం అవసరమని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యాన్ని విజయవంతం చేయడానికి ప్రజల దృష్టిని ఆకర్షించగలగాలని హితవు పరచారు. "ఉత్తరోత్తరా భారతదేశం ఒక స్వతంత్ర దేశంగా మనగలగాలంటే వచ్చే పదేళ్లలో, మనం చేసే పనిమీదనే అది చాలావరకూ ఆధారపడి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.

అధికారులు ప్రజాభిప్రాయాన్ని పసిగట్టి, ప్రజల ఆకాంక్షలలోని లోపాలను తొలగించాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరికం నిర్మూలనం కంటే అధికారుల ప్రభుత్వం ఎంచదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రామాలలోని ప్రభుత్వ కార్యక్షేత్రాలలో పనిచేసే సిబ్బందికు పెంపొందించేందుకు గత సంవత్సరాలుగా తాము ప్రయత్నించినని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన లీకరణ చర్యల్లో ప్రజలు పూర్తిస్థాయిలో పాల్గొనేందుకు కలిగించేందుకు శాయశక్తులా కృషిచేయవలసినదిగా ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అధికారులకు ఒకటికి రెండుసార్లు విజ్ఞప్తి చేశారు.

సివిల్ సర్వీసు సంఘం సభ్యుల కోరికలు ప్రస్తావించి, ప్రభుత్వం నియమించిన వేతన నిర్ణాయక సంఘానికి, వాటిని నివేదించుకోవలసిందని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు. వేతన నిర్ణయం సంఘం ఈ సంఘం గారికలు సాధుభావంతో పరిశీలించగలదని తాము విశ్వసిస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు. డిప్యూటీ కలెక్టర్లను సెలెక్షన్ గ్రేడుకు ప్రమోట్ చేయటంగూర్చి మాట్లాడుతూ, ఈ సమస్యను అర్థికమంత్రి, రెవెన్యూమంత్రి సెప్టెంబరు 2వ తారీఖున లభించబోయే అధికారులతో చర్చిస్తారని తెలియజేశారు. వీరికి పెచ్చు బేతాలు ఇవ్వటం అవసరమేనని ఆయన అంగీకరించారు కాని, ప్రభుత్వానికి లండుకు లేని స్థితిలో ఉండలన్నారు.

అఖిల భారత సర్వీసులకు జరిగే రిక్రూట్‌మెంట్‌లో కోటా పద్ధతి ప్రవేశపెట్టాలని అత్యుత్సాహ స్థాయిలో సమీక్షించిన ఒక సమావేశంలో తాము చాలా సేపు వాదించామని, ఈ విషయమై అఖిలభారత స్థాయిలో ఇదమిద్ధమైన నిర్ణయమేమీ జరుగకపోయినా కాస్తముందువెనుకలగ అలాంటినిర్ణయాలేవీ లేకపోవచ్చునని, చెప్పారు. కోటా పద్ధతిని ప్రవేశపెట్టాలని తాము చేసిన సూచనను చాలా మంది ముఖ్యమంత్రులు బలపరచారనీ, అయితే ఇందుకు పెద్దపెట్టున వ్యతిరేకత కూడాఅభివ్యక్తమైందనీ ఆయన వెల్లడించారు.

అర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి సమావేశానికి ప్రారంభోపన్యాసం జరుపుతూ, సివిల్ సర్వీస్ సంఘం కోరికల విషయంలో ప్రభుత్వం సహేతుకమైన పరిష్కారాన్ని రూపొందించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశ ఆర్థికాభివృద్ధివల్ల ప్రజలకు విశ్వాసం కలిగించే విషయంతో ఇతరత్రా ప్రత్యేకమైన శ్రద్ధచూపటం అవసరమన్నారు. రాష్ట్రంలో వైద్యులప్రైవేటు ప్రాక్టీసును నిషేధించే సమస్యను చర్చించిన ఒక సమావేశానికి హాజరై వచ్చిన అర్థికమంత్రి ఆ చర్యవల్ల కలిగే సాధకబాధకాలను పరిశీలించవలసి ఉంటుందని చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అనంతరామన్‌కూడా ప్రసంగించారు.

విద్రోహుల దౌష్ట్యం: చవాన్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

లకు పారిపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

అయితే పాక్ విద్రోహుల కొత్త బట్లు అక్రమంగా ప్రవేశించినట్లు వార్తలందయనీ యుద్ధ విరమణ రేఖ అవల వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనేది తీవ్ర సమస్య అనీఆయన వివరించారు.

మొత్తం 374 మంది దుండగుల వధ

ఆరుగురు అధికారులతో సహా యింత వరకూ 374 మంది పాక్ అతిక్రమణ దారులను మన దళాలు వధించినవని శ్రీ చవాన్ చెప్పారు. మరొక 400 మంది క్షతగాత్రులైనారనీ, 95 మందిని పట్టుకున్నామనీ ఆయన వెల్లడించారు.

ఎనిమిది మంది అధికారులు, ఇద్దరు జూనియర్ కమాండింగ్ ఆఫీసర్లతో సహా మొత్తం 95 మంది భారత సైనిక సిబ్బంది మరణించారనీ, అతిక్రమణ దారులతో పోరులో మరొక 29 మంది పోలీసు సిబ్బంది చనిపోయారనీ ఆయన చెప్పారు.

కార్గిల్ ప్రాంతంలోని మూడు స్థావరాల పునరాక్రమణ మన దళాలు సాధించిన విజయాలలో ముఖ్యమైనదనీ, తేతో సంబంధాలలో బోక్యం చేసుకోవటానికి పాక్ మూకలు చేసిన ప్రయత్నాల వల్ల యిది అవసరమయిందనీ శ్రీ చవాన్ అన్నారు. ఈ ప్రాంతంలో సమితి పరిశీలకులను నియమించి, మన మార్గం మీద దాడులు జరగకుండా చూస్తామన్న సమితి ప్రధాన కార్యదర్శి హామీ నమ్మయిందన్నారు.

పాక్ మూకలను వేటాడి పట్టుకొనటానికి ప్రథమంలో ఉధృతమైన ప్రయత్నాలు సాగినవనీ, ఈ విషయంలో చెప్పుకోదగ్గ విజయం లభించిందనీ, ఆయన చెప్పారు.

శ్రీ చవాన్ యింకా ఇలా అన్నారు : "పోరు విరమణ రేఖకు మన వైపున ఉన్న పాక్ అతిక్రమణ దారులకు పాకిస్తాన్ సైన్యాలు మద్దతు నిచ్చాయి. చాంబ్, తిత్వాల్ రంగాలలో శతఘ్ని దళాలను సమీకరించి మన చౌకీలపై పాకిస్తాన్ ఉధృతంగా కాల్పులు జరిపింది. ముఖ్యంగా చాంబ్‌రంగంలో మన దళాలను చౌకీల నుంచి తొలగించి, మూకలపై ఒత్తిడిని తగ్గించేందుకు, పాకిస్తాన్ 48 గంటల పాటు కాల్పులు జరిపింది.

"పోరు ఫలితాలు పాకిస్తాన్ ఆశించినట్లుగా లేవు. పోరు తర్వాత 48 మంది శవాలను మన దళాలు కనుగొన్నాయి. అంతకు మించిన సంఖ్యలోనే పాక్ సైనికులను హతం చేయటం జరిగిందని చెప్పగలను. దురదృష్టవశాత్తు శతఘ్నుల కాల్పుల వల్ల ఈ ప్రాంతంలోని భారత బ్రిగేడియర్ ఒకరు మరణించారు.

"ఇతర రంగాల్లోనూ, ఇటీవల చాంబ్ రంగంలోనూ కాల్పులు కొనసాగుతున్నాయి. కాశ్మీర్ లోయలో పాక్ మూకల తుడిచివేత కార్యక్రమాన్ని ఉధృతం చేశాము. ఇప్పుడు చెప్పుకోదగ్గ సంఘటన ఏమీ జరగటం లేదు. పాక్ మూకలు చీలి పోవటమో, లోయ అవతలకు నెట్టి వేయ బడటమో జరిగింది. పెక్కు సందర్భాలలో వారిని వెంట తరిమి మెరుపుదాడులు జరిపాము.

"అతిక్రమణదారులలో కొందరు స్థైర్యం చెదిరి పోగా, పోరు విరమణ రేఖను దాటి పలాయనం చేసిన సంఘటనలూ, పరికొందరు అదే కార్యక్రమంలో చిక్కిన సంఘటనలూ కూడా తెలియ వస్తున్నాయి."

పోరు విరమణరేఖ సమీపంలోని ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వేయటాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఇలా చెప్పారు : "పాక్ మూకలు గృహ దహన కాండలు వగైరాలకు ఒడిగట్టిన కాశ్మీర్ లోయలోని గ్రామాల నుంచి ప్రజల తరలింపు చాలా కొద్దిగా జరిగింది. లంయలో చాలా మంది తమ గృహాలకు తిరిగి వెళ్లారు. వారికి సహాయంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో జమ్మూ—కాశ్మీర్ ప్రభుత్వం అవసరమైన చర్యలను గైకొంటున్నది. పునరావాస శాఖ మంత్రి రాష్ట్రాన్ని సందర్శించారు."

పాకిస్తాన్ పట్ల సమితి పరిశీలకులు ఉపేక్షా భావంతో వ్యవహరించారని స్పష్టమవుతున్నదనీ, లేకపోయినట్లయితే భారత చౌకీల మీద 48 గంటలపాటు పాక్ దాడి సాగి ఉండేది కాదని, శ్రీ చవాన్ ప్రకటన అనంతరం శ్రీ హిరేన్ ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) అన్నారు. ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకొన్నారని ఆయన ప్రశ్నించారు

సమితి పరిశీలకులు దృఢవైఖరి అవలంబించలేదని డాక్టర్ ఎల్. ఎమ్. సింఘ్వీ అన్నారు. పాక్ దాడులు కొనసాగితే, పోరు విరమణ రేఖను దాటే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్ జరుపుతూన్న కొత్త దాడుల దృష్ట్యా పోరు విరమణ రేఖను అంక్షయం చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా అని శ్రీ మధులిమాయే (పి. ఎస్. పి.) ప్రశ్నించారు.

శ్రీ చవాన్ తమ సమాధానంలో ఇలా అన్నారు : "పోరు విరమణ రేఖను సంరక్షించటానికి, రేఖను దాటి వెళ్లవలసిన అవసరం ఏర్పడినప్పుడు మనం ఆ పని చేశాము. అవసరమైతే, తిరిగి ఆ పని చేయుగలమనటంలో సందేహం లేదు."

బ్యూరాక్రాట్యుపతి పరిశీలకులను గురించి శ్రీ చవాన్ ఇలా అన్నారు : "బహుశా వారు తమ శాయశక్తులా దుర్వినియోగం అవుతున్నారు. లేకపోతే వారు ఇంకా అధికంగా పని చేస్తున్నారు"

అన్ని వర్గాల క్షేమం దృష్ట్యా సమైక్య పంజాబు అవసరం

'సుభా' ఉద్యమంపై లోక్ సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : పంజాబు రాష్ట్రంలోగల రెండు ప్రముఖ భాషా వర్గాలు, పంజాబీలు, సిక్కుల క్షేమం దృష్ట్యా పంజాబు వంతటినీ ఒకే రాష్ట్రంగా వుంచాలని కేంద్రం భావించి నట్లు నేడు లోక్ సభలో ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

పంజాబీ సుభా కొరకు సంత్ ఫతేసింగ్ చేసిన బెదరింపుల గురించి యిటీవల అదుపులో ప్రధాని జరిపిన చర్చల గురించి శ్రీ హెచ్. పి. మాథుర్ (కాంగ్రెసు) మరో 8 మంది ప్రతిపక్ష సభ్యులు కలసి సావధాన తీర్మాన ప్రతిపాదనకై యిచ్చిన నోటీసుపై ప్రధాని ప్రసంగిస్తూ యీ క్లిష్టపరిస్థితిలో అన్ని విధాల ప్రభుత్వానికి అండదండలుగా ఉండవలసిందిగా సంత్ ఫతేసింగును కోరాను.

ప్రభుత్వంఎదుర్కొంటున్న అనేక జటిలమైన సమస్యలలో సహకారం చేయమని తమ

(మిగతా 6 వ పేజీలో)

విజయవాడలో సంజీవరెడ్డి విగ్రహం మార్పు

విజయవాడ, ఆగస్టు 23 : గాంధీనగరం సెంటరులో ఏలూరుకాలువ సమీపాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు ఇటీవలే ఆవిష్కరించిన డా. నీలం సంజీవరెడ్డి కాంస్యవిగ్రహం నేటిరాత్రి మార్చి వేయబడింది. వెనుకటి విగ్రహం స్థానే బంగారుపురంగులో ఉన్న కొత్త విగ్రహాన్ని అమర్చారు.

ఇంతకుముందు ఉన్న విగ్రహానికి శ్రీ సంజీవరెడ్డి పోలికలు అంతబాగా కనిపించటంలేదన్న కారణముగా పట్టణంలో కొంత అలజడి జరిగిన విషయం చదువరులకు విదితమే.

బొంబాయి, ఆగస్టు 23 : అభివృద్ధి పథంకై పయనిస్తున్న రాష్ట్రాలు తమ పెట్టిన ఋణసేకరణ నేడు మొదలయింది. ఈ రాష్ట్రాలు సేకరించే ఋణం మొత్తం 101 కోట్ల రూపాయలు. ఈ ఋణాలకు అధనంగా పబ్లిక్ సెక్టర్ శాఖ చొప్పున అప్పిస్తారు. గతసంవత్సరం సేకరించిన ఋణాలు 75 శాతం పబ్లిక్ యిచ్చారు.

వికలాంగులకు పునరావాసం

నాల్గవప్రణాళికలో రు. 11 కోట్లు: ఉపరాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : వికలాంగులకు శారీరక, మానసిక పునరావాసం కల్పించాలనీ లోపభూయిష్టమైన ఆహారం, అవగాహనలోపమైన పరిసరాలు, జీవరకంపలవ కలిగే వ్యాధుల నివారణకు ప్రముఖస్థానం యివ్వాలని ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ అన్నారు.

వికలాంగుల పునరావాస సమస్యను కేవలం ప్రభుత్వమే పరిష్కరించజాలదని వికలాంగుల పునరావాస వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ ఉపరాష్ట్రపతి అన్నారు.

మూడవ ప్రణాళికలో వికలాంగుల పునరావాసానికి రు. 99 లక్షలు కేటాయించబడగా నాల్గవ ప్రణాళికలో రు. 11 కోట్లు కేటాయించబడగలవని ఆయన వెల్లడించారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు గుడ్డిగా విదేశాలలో అనుసరించిన విధానాలు అనుసరించటంవలన ప్రయోజనం లేదని ఆయన చెప్పారు.

వికలాంగులలో సాధ్యమైన శారీరక, మానసిక శక్తులను పూర్తిగా వినియోగించుకొనటంవలన వారికి పునరావాసం కల్పించ దానికి వీలుకలుగుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు.

కృత్రిమ అవయవాలను తయారుచేసే కర్మాగార స్థాపనకు ప్రభుత్వం వీలయినంత సహాయం చేయగలదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు. నాల్గవ ప్రణాళికలో తలపెట్టిన పునరావాస కేంద్రాలు చురుకుగా ఏర్పాటు చేయాలని డా. హుస్సేన్ అన్నారు.

వికలాంగులకు చౌకలో కృత్రిమ అవయవాలు సరఫరా చేయటానికి భారతదేశంలో నిపుణులు ప్రయత్నం చేయాలని యీ సమావేశానికి అధ్యక్షతవ



కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం : శ్రీ వెంకటరామయ్య (ఎడమవైపు), శ్రీ టి. వి. రామలింగం గార్లకు గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్నట్లు చిత్రం

ఉత్తరవియత్నాం డామ్‌లపై అమెరికా దాడులు ప్రారంభం

గెరిల్లాలపై పోరాటంలో కొత్త ఘట్టం

సైగాన్ ఆగస్టు 23:

ఉత్తర వియత్నాంలో పంటపొలాలకు నీటిని అందించే డామ్‌లపై అమెరికా దాడి ప్రారంభించింది ఉత్తర వియత్నాంపై అమెరికా దాడిలో ఇది కొత్త మలుపు

హనోయ్‌కి 80 మైళ్ల దూరంలో ఉన్న డామ్, జలవిద్యుత్ కేంద్రంపై అమెరికా విమానాలు మొదటిసారిగా దాడిచేసినట్టు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఎనిమిది ఎఫ్—105 విమానాలు డామ్ పైన 21 టన్నుల బాంబులు వదిలినవి అయిన చెప్పారు. డామ్‌లను విధ్వంసం చేయడంవల్ల వరదలువచ్చి, పంట పొలాలు దెబ్బతింటాయని అన్నారు.

నిన్న అమెరికా జరిపిన విమానదాడులలో 16 అమెరికా విమానాలు ఒక రైల్వే వంతెనను కూల్చివేసే యత్నంలో చైనా సరిహద్దునుంచి 35 మైళ్ల దూరంలో ఎగిరినవి.

నేడు వంతెనలు, సైనిక బారకాములు, రహదార్లపై దాడి జరిపినవి.

సైగాన్ సమీపంలో ప్రభుత్వ బలగాలకు అపజయం సమం

సైగాన్, ఆగస్టు 22—రాజధాని నగరమైన సైగాన్‌కు నైరుతి దిశలో 12 మైళ్ల దూరాన దక్షిణ వియత్నాం ప్రభుత్వ బలాలపై హఠాత్తుగా దాడి జరిపి గెరిల్లాలు అపరిమితంగా జయమొందం కలిగించారు.

రెండు బ్టాలియన్ దళాలు ప్రభుత్వ బలాలపై మెరుపు దాడి జరిపాయనీ, ప్రభుత్వ బలాలకు అపారంగా జయమొందం, ఆయుధ సామాగ్రుల నష్టం సంభవించిందని అమెరికా సైనికాధికార ప్రతినిధి ప్రకటించారు. వీట్‌కాంగ్‌కు కలిగిన నష్టం గురించి తెలియలేదు.

సైగాన్‌కు సైనిక సహాయం

చాంగ్ కైషేక్ ఐ మీ

సైగాన్, ఆగస్టు 23: వీట్‌కాంగ్ గెరిల్లాలతో పోరాటంలో సహాయం చేసేందుకు సేనలను దక్షిణ వియత్నాంకు పంపగలనని నేషనలిస్ట్‌చైనా అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ వాగ్దానం చేశారు.

దక్షిణ వియత్నాం ప్రధాని ఎయిర్ మార్షల్ ఎన్‌గుయెన్ కావోకి విన్న తైవాన్ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చిన సందర్భంలో ఈ విషయం ప్రకటించారు.

చాంగ్‌కైషేక్ వాగ్దానంవల్ల అమెరికన్ వర్గాలలో అనాసక్తైనా ఇబ్బంది వస్తుందనిపించింది.

నేషనలిస్ట్‌చైనా బలాలు వియత్నాం సంఘర్షణలో ప్రవేశించే పక్షంలో వీట్‌కాంగ్‌కు ఇలోధికంగా సహాయం చేయడానికి కమ్యూనిస్టుచైనాకు బలమైన సాకు లభించగలదని అమెరికన్ వర్గాలవారు అన్నారు.

చాంగ్‌కైషేక్ బలాలు వియత్నాం పోరాటంలో పాల్గొనే ప్రతిపాదనను మొట్టగా వ్యతిరేకించడమేనని, అయితే తత్ఫలితంగా కలిగే చిక్కులను జనరల్ కావోకు ప్రభుత్వానికి వివరించగలమని వారు అన్నారు.

నేడలను పంపవలసిందని చాంగ్‌కైషేక్‌ను అధికారపూర్వకంగా సైగాన్ ప్రభుత్వం ఇంతవరకు కోరలేదని విశ్వసనీయవర్గాలవారు వివరించారు.

—:o:—

యు పి లో 216 మంది రైతులు అరెస్టు

అలహాబాద్, ఆగస్టు 23: మూడు భారీ పరిశ్రమల స్థాపనకై అవసరమైన భూమిని వశపరుచుకొనేందుకు రాష్ట్రప్రభుత్వం చేసిన నిర్బంధానికి నిరసనగా వ్యవసాయదారులు చేస్తున్న ఆందోళనలో నిన్న 66 మంది రైతులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

ఆగస్టు 16 వ తేదీన ప్రారంభమైన ఈ ఆందోళనలో యిప్పటికి 216 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 26 వ తేదీ ఉదయం 6 గంటలకు హైదరాబాదునుంచి కారులో బయలుదేరి 12 గంటలకు శ్రీశైలం చేరుతారు. 27 ఉదయం 7—30 గంటలకు అక్కడినుంచి బయలుదేరి 12—30 కు పంగలు చేరుతారు. 3 గంటలకు అక్కడినుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు తిరుపతి చేరుతారు. 28 మధ్యాహ్నం 3 గంటలకు పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వర విద్యాలయపట్టణంలో వాల్మీకి వంటి ప్రతిభకు గురించి సదస్సులను ప్రారంభిస్తారు. 29 ఉదయం తిరుపతినుంచి కారులో బయలుదేరి 12 గంటలకు నెల్లూరు చేరుతారు. 30 వ తేదీన అంతర్రాష్ట్రీయ బస్ రూట్ల విషయంలో నెల్లూరులో మద్రాసు ముఖ్యులతో సమావేశమవుతారు. 31 మధ్యాహ్నం 2—30 గంటలకు మద్రాసు నుంచి కారులో బయలుదేరి రాత్రి 9 గంటలకు గుంటూరు చేరుతారు. సెప్టెంబరు 1 వ తేదీన ఉదయం జిల్లా పరిషత్ సిబ్బంది భవనాలకు శంకుస్థాపన జరుపుతారు. మధ్యాహ్నం 2—30 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చేరుతారు.

విజయవాడ జిల్లాలో, ఆగస్టు 23 : నాగార్జునసాగర్ లిఫ్ట్ కాలువ శ్రీ ఎ. పి. రంగనాథస్వామి సర్వేణి శ్రీమతి ఎ. జయలక్ష్మి గత శనివారం నాడు మరణించారు.

100 సంవత్సరాలకు ఒక్కసారి తెంచే సాంప్రదాయం తలుపులు

న్యూయార్క్, ఆగస్టు 22—గత వంద సంవత్సరాలలో మొదటిసారిగా ఇక్కడి సైంట్ జోసెఫ్ కాన్వెంటులోనికి బయటివారికి ప్రవేశం కల్పించినప్పుడు అక్కడివారిమధ్యలో ఆనందంతో నిండిపోయి, కళ్ళవెంట ధారా వాహినిగా నీరు కారింది. ఈ భవనంలో బయటి ప్రపంచంతో ఎట్టి సంబంధంలేక 26 మంది క్రైస్తవ మత ప్రచారకులు నివసిస్తుంటారు.

వీరిని తొలిసారిగా కలుసుకొనవచ్చిన బంధువులు పలకరింపులు ఎట్టకేలకు ఏర్పడినవి. ఈ రకంగా కాన్వెంటు తలుపులు 5 గంటలసేపు తెరిచి వుంచమని వాటికన్ నుండి ప్రత్యేకంగా వుత్తర్వులు వచ్చాయి. ఈ తలుపులు అటు నిమ్మట మూసివేస్తే తిరిగి మరో 100 సంవత్సరాలలో బయటివారిని లోపలికి రావడానికి అవకాశం లేదట. కనుక బంధువులు తమ వారిని ఇక జీవితంలో మళ్ళీ చూసే ఆశ వుండదు.

తలుపులు తెరిచివున్నప్పుడు మొట్టమొదట లోపలికి వెళ్లిన వనిత 30 సంవత్సరాలకు మారి రామ్ సరీలిటి వోఫెయర్. ఆమె సోదరి వెరోనికా 18 సంవత్సరాల క్రితం మత ప్రచారిణిగా మారిపోయింది. "ఇక మనం కలుసుకోబోము ఈ జీవితంలో ఇదే తుది కలయిక" అని ఆ సోదరీమణు లిద్దరు కౌగలించుకొని ఒకరికొకరు చెప్పుకొన్నారు.

సమస్యల పరిష్కారంలో కాంగ్రెసు వైఫల్యం

భావవిమర్శ రేషనింగ్, ధాన్యసేకరణ వైవ్యతిరేకత

యోట్మాన్ (మహారాష్ట్ర), ఆగస్టు 23: దేశం ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలపట్ల అధికార పక్షమైన కాంగ్రెసు స్పష్టమైన వైఖరి అవలంబించలేక పోతున్నదనీ, ఆచరణ యోగ్యమైన పద్ధతులను అనుసరించడం లేదని ఆచార్య వినోబాభావే అన్నారు.

నిన్న ఇక్కడ వినోబాజీ ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. "కేవలం పదేపదే ఉద్దేశ్యంలేలపెట్టిన ధాన్యసేకరణ, శాసన బద్ధమైన రేషనింగు ప్రజల సమస్యలను పరిష్కరించలేవు.

పరిస్థితుల ధాటికి తట్టుకొనలేక కశ్మీర్ సమస్యపై ఒక ఒప్పందానికి వచ్చిన పాకిస్తాన్ తిరిగి కాశ్మీరులో అల్లర్లు లేవనెత్తింది. ఇది కేవలం మన దేశంలో ఆందోళనను సృష్టించడానికే. భారతదేశంలో సమైక్యత లోపించినదనీ, శ్రీ నెహ్రూ మరణం పిమ్మట కేంద్ర ప్రభుత్వం సుస్థిరంగాలేదనీ భావించటం చేతనే పాకిస్తాన్ యీ చర్యకు పూనుకొన్నది "అని శ్రీ వినోబాభావే అన్నారు.

జనాభా పెరిగిపోవటం వలననే సమస్యలు పరిష్కారం కావటంలేదని యిప్పుడు రాజకీయ నేతలూ, ప్రణాళికాకర్తలూ ప్రజలను నిందించటంమొదలుపెడుతున్నారనిఆచార్యభావే పేర్కొన్నారు. కోట్లకొద్దీ రూపాయలు ఖర్చుచేసి అమలు జరుపుతున్నయీ ప్రణాళికలు కేవలం ధనికులకే లాభం చేకూరుస్తున్నాయి. ఈ ధనం వలన నిజానికి బీదలకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదు.

స్వాతంత్ర్యం సంపాదించిన పిమ్మట గాంధీజీ సలహా ప్రకారం కాంగ్రెసు అధికారాన్ని చేపట్టక ప్రజాసేవా సంస్థగా వుండిపోయినట్లయితే దేశం ఎన్నో ఇబ్బందులనుండి బయటపడేవుండేది. స్వాతంత్ర్య సముపార్జన తరువాత అధికారంలో గల ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఖచ్చితమైన సలహాలు యివ్వటమే కాంగ్రెసుతో విద్యుక్తధర్మంగా భావించాలని గాంధీజీ కలలు కన్నారని వినోబాజీ అన్నారు.

అధికార వ్యామోహంలో పడి ప్రతి చర్యలు గూడా అభివృద్ధి నిరోధక విధానాలే అవలంబిస్తున్నాయి. దేశంలో బలమైన ప్రతిపక్ష ఒకటి వుండాలనే నినాదం కేవలం మాటలు. అధికారంలోవున్న పక్షాన్నే అనుసరిస్తూ అవి ప్రజాస్వామ్యంలో నమ్మకాన్నే పెంగొట్టుకున్నాయి.

గ్రామాలను అభివృద్ధి చేసుకొనడానికి నా ప్రజలు గ్రామదానం పుద్యమములో చేరాలని వినోబాజీ ప్రజలను కోరారు.

భారత విమాన సంస్థలో వస్తువుల కొరత లేదు

అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: వస్తువుల లోటు వలన భారత విమాన సంస్థ తీవ్ర సమస్యలకు గురి అవుతున్నదని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకావని ఆ సంస్థ అధికార ప్రతినిధి ఖండించారు.

దేశంలో యితర వాణిజ్య సంస్థలవలెనే యీ సంస్థ కూడా విదేశీమారకం లోటు వలన బాధ పడుతున్నది. అయినప్పటికి యీ సంస్థ పట్ల భారత ప్రభుత్వం శ్రద్ధ వహించి చాల మటుకు అవసరాలు తీర్చిందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

విదేశీమారకం తగినంతగా లభ్యమైతే విమాన సంస్థ మరింత సమర్థవంతంగా పని చేయగలదు. ఈ సంస్థలోని ఇంజనీరింగు విభాగంలో అవసరమైనవని సమకూర్చబడిందని ఆయన వివరీకరించారు.

—:o:—

కంబోడియాపై దాడికి అమెరికా యత్నిస్తున్నది

సిహనౌక్ ఆరోపణ

నాంపే, ఆగస్టు 23: కంబోడియాను అయుధరహితంగా చేయటం వలన అవసరమైనప్పుడు ఆ దేశంపై దండయాత్ర చేయవచ్చునని అమెరికా అశిస్తున్నట్లు ఆ దేశపు ప్రధాని నార్‌డమ్ సిహనౌక్ ఆరోపించారు.

అమెరికా తయారు చేయబడిన 10 విమానాలను ఫ్రాన్స్ కంబోడియాకు విక్రయించటం పట్ల ఆక్షేపణ తెలుపుతూ అమెరికా ప్రతినిధి చేసిన ప్రకటనపై శ్రీ సిహనౌక్ వ్యాఖ్యానిస్తూ కేవలం యీలాటి విమానాలతోనే మేము సైగాన్‌లోని వారి ప్రభుత్వం పై దాడి చేయలేమని తెలిసికూడ అమెరికా యీ విధంగా ఆక్షేపణ తెలియజేస్తున్నదని అన్నారు.

ఉత్తర భారతంలో విస్తృతంగా వర్షాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: గత రెండురోజులుగా ఉత్తరప్రదేశ్‌లో వరుసగా కురిసిన భారీవర్షాలవలన క్షామపరిస్థితి ఏర్పడుతుందేమోననే ప్రజల భయం తప్పిపోయి, ఖరీఫ్ పంట బాగా పండవచ్చునని ప్రజలలో ఆశాభావం తిరిగి తలఎత్తింది.

అనేక ప్రాంతాలలో కురిసిన యీ వర్షాలతోబాటుగా రాగల రెండురోజుల్లో యింకా వర్షాలుకురిసే సూచనలు వున్నవని వాతావరణ పరిశోధనశాఖ ప్రకటనవలన ప్రజలు యింకా ఆనందోత్సాహాలతో వున్నారు.

ప్రకటన

వరంగల్లు శ్రీ విశ్వేశ్వర సంస్కృత కళాశాలలో సీనియరు పండితుడుగా పనిచేయుటకై లభ్యర్థులు కావలెను. M. A; B. Hons) B O L; శిరోమణి; భాషాప్రవీణ మరియు వీనికి సమమైన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు ఈ క్రిందిఅడ్రసుకు దరఖాస్తు పంపుకొనవచ్చును. ఎక్కువలమభవమంగలవారు ప్రాముఖ్యము యివ్వబడును. దరఖాస్తు 20—9—65 తేదీలోగా కార్యదర్శిగారి పేరుపంపుకొనవలెను.
నందిగాండ రామలింగశాస్త్రి ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి

సమగ్ర సమన్వయత
సత్వర షేవింగు
ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!



అపారమైన మంచి మరుగు... వ్యయము స్వల్పము...

ఎన్‌బిసి బేరింగులు
పరిశ్రమల, రవాణా సాధనాల సేవాన్ని హెచ్చిస్తాయి



ఏలనన
ఎన్‌బిసి బేరింగులు
★ హెచ్చు తగ్గులు లేకుండా చేయబడ్డాయి
★ శాస్త్రీయ పద్ధతిని అనుసరించి మరీ చేయబడ్డాయి
★ శ్రేష్ఠమైన కార్బన్ క్రోమ్ స్టీలుతో చేయబడ్డాయి
★ మంచి, దృఢమైన డిజైన్
తయారుచేయువారు: నేషనల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
(బేరింగ్ డివిజన్) కైపూడు
సేల్సు ఆఫీసులు: ఇండియా ఎక్స్‌ఛేంజ్ బిల్డింగ్, కలకత్తా-1; 4/3, ఎక్స్‌టెన్షన్, 12-ఎ, పోర్టుహౌస్ రోడ్, డ్యాక్ బేక్షన్ మేన్షన్, బొంబాయి, ఎ,337, డి సెక్టర్ కాంప్లెక్స్, న్యూ ఢిల్లీ, అమరావతి, 56, మహల్ రోడ్, అమృతసర్, 19-20, పెద్ద పెరియస్వామి రోడ్, ఆర్.ఎస్. పురం, కోయంబత్తూర్.

ఏ తరవ్యత్తుకు, ఏ రేక తరవ్యత్తుకు—జాతీయ రక్షణ పత్రాలను కొనండి.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు, గుజరాత్ రాష్ట్రములకు ముఖ్య డీలర్లు
కళింగ కార్పొరేషన్
28, అపోలో వీధి, బొంబాయి-1

'వియత్నాంపై భారత వైఖరి మారలేదు'

—లోక్‌సభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రధాన మంత్రి గత మే లో మాస్కో వెళ్ళివచ్చిన తర్వాత వియత్నాంపై భారత్‌కుగల వైఖరి, జూలైలో ఆయన బెల్‌గ్రేడ్‌కు వెళ్ళివచ్చిన తరువాత వైఖరికి ఎంతమాత్రమూ తేడా లేదనీ, వియత్నాంపై మన వైఖరి యథాతథంగా వున్నదనీ ప్రధాని శ్రీ శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

బెల్‌గ్రేడ్ తాము వెళ్లినప్పటికి, ఉభయపక్షాలలోను చెప్పుకోదగినంత మెండి తనం కనిపించడం వలన, అట్టి పరిస్థితులలో వాతావరణం యెంతమాత్రమూ అనుకూలంగా లేని తరుణంలో అదే విషయం మీద ఒత్తిడి చేయడం వల్ల ప్రత్యేక ప్రయోజనం వుండబోదని తాము భావించారని శ్రీ శాస్త్రి వివరించారు.

ప్రధాని రెండు పర్యటనల కాలంలోను వియత్నాం సమస్య పై భారత్‌కు గల వైఖరిలో కొంత మెత్తదనం కనపర్చటం జరిగిందా? అని శ్రీ హీరేంబాబూ ప్రశ్నించారు.

శ్రీ దినేశ్‌సింగ్ జవాబు యిచ్చారు. 'ప్రధాని మాస్కో సందర్శనానంతరం బెల్‌గ్రేడ్ పర్యటనానంతరం విడుదల చేసిన భారత ప్రకటనలలో ఏ మాత్రమూ వియత్నాంపై వైఖరిపట్ల, లేదా లేనేలేదు. పోతే ఆ రెండు దేశాల సందర్శనానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలు మాత్రం అయా దేశాలవారయినంతలో ప్రధాని జరిపిన చర్చల పర్యవసానాన్ని మాత్రం ప్రతిబింబించాయి. అని అయన వివరించారు.

చైనా "వియత్నాం"లో, పాక్ "కాశ్మీర్"లో...

శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమాధానం చెప్పారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ "సాయుధుల అక్రమ ప్రవేశంగా" వాడుతున్న కుతంత్ర ప్రక్రియలకు, దక్షిణ వియత్నాంలో చైనా వారు చేస్తున్న కుతంత్రపు ప్రక్రియలకు పోలిక వున్నదిలు వీ లని రెండూ ఒక పద్ధతి పన్నాగాలని ప్రధానమంత్రి తమ సమాధానంలో వివరించారు.

"అయితే చైనా దక్షిణ వియత్నాంలో, కేవలం స్వయంగ సైనికులే గాక పారాట్రూపులను సాంకేతిక పరికరాలను కూడా దిగుమతి చేస్తున్నదా? అలాగే పాకిస్తాన్ కాశ్మీర్‌లో కూడా చెస్తున్నదా? అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రి సమాధానం యిస్తూ "దక్షిణ వియత్నాంలో చైనా [illegible] తమకు తెలియదన్నారు. అంతలో ప్రధాని శ్రీ శాస్త్రి జోక్యం కల్పించుకుని పై సమాధానం యిచ్చారు.

శ్రీ కె. కె. వారియర్ ప్రశ్న:— అమెరికనులు ఉత్తర వియత్నాం ఆవకట్టులను బాంబులతో ధ్వంసం చేసి దేశాన్ని వరదల్లో ముంచివేయాలనుకుంటున్నారన్నవిషయంపై ప్రభుత్వ అభిప్రాయం మేమిటి?

శ్రీ దినేశ్‌సింగ్ జవాబు చెప్తూతూ, తాము వార్తలలో యీ విషయమే చూశామని అధికారికంగా అట్టి సంగతి తమకు తెలియదని అన్నారు. 'ఒక వేళ అలా జరుగుతూ ఉంటే మాత్రం అది చాలా శోచనీయమైన సంగతి" అన్నారు.

మూల ప్రశ్నకు సమాధానం యిస్తూ శ్రీ దినేశ్ సింగ్ "భారతప్రభుత్వం వియత్నాంతో ప్రమేయంగల అన్ని స్నేహ దేశాలతోను ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా ప్రయత్నం చేస్తూనే ఉన్నదని, యింతవరకు శాంతియుత పరిష్కారానికి చెప్పుకోతగ్గ ఆశాభావం కలుగ లేదని వివరించారు.

"ప్రతిపాదింపబడుతున్న శాంతియుత పరిష్కార మార్గాలన్నింటిని దక్షిణవియత్నాం ఆమోదించుతూ వుండటమూ, ఉత్తర వియత్నాం తిరస్కరించుతూ ఉండటమూ జరుగుతున్నదా? అయితే యీ విషయాన్ని సోవియట్ ప్రధానమంత్రికి తెలియజేశారా? అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

"అన్ని ప్రతిపాదనలు ఉత్తర వియత్నాం తిరస్కరిస్తున్నదనీ, చెప్పడానికి వీలు లేదు" అని శ్రీ దినేశ్‌సింగ్ చెప్పారు.

పోతే చైనాకు చెందినంత వరకు, దానికి యే విషయంలోనూ ఎట్టి శాంతియుత పరిష్కారమూ ఎక్కడా యిష్టం వుండదు అన్న సంగతి సభకు తెలిసినదే"

శ్రీ ప్రభాకర్ వేసిన అనుబంధ ప్రశ్నకు జవాబు చెప్తూతూ, "అమెరికనులు ఉత్తర వియత్నాంపై బాంబుల దాడులను నిలువుచేయమని మళ్లీ మళ్లీ భారత దేశం కోరివున్నదన్న సంగతి ప్రభుత్వం యిదివరకే స్పష్టం చేసింది" అని శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు.

"వియత్నాంపై భారత ప్రభుత్వ వైఖరిలో ఎంత మాత్రమూ మార్పు జరగలేదు. అని "కాశ్మీరులోని పరిస్థితుల దృష్ట్యా వియత్నాం వైఖరిని మ[illegible]ంటారా?" అని శ్రీ కపూర్ వేసిన ప్రశ్నకు విదేశాంగ మంత్రి జవాబు చెప్పారు.

పంజాబీ సుబా: శాస్త్రి ప్రకటన

(స్వ పీజి తిరువాయి)

కోర్కెపై ఆందోళన జరుపవద్దని ప్రధాని సంత్‌ఫతేసింగ్‌కు విజ్ఞప్తి చేశారు.

సంత్ ఫతేసింగ్‌తో ప్రధాని జరిపిన చర్చల పైన ఒక వివేదికను శ్రీ నందా సమర్పిస్తూ ప్రస్తుతానికి యీ విషయమై అనుబంధపు ప్రశ్నలకు అనుమతించవలదని సభాపతిని కోరారు. ఈ విషయాన్ని ఎప్పుడు చర్చించవచ్చునో తాను సభాపతికి తెలియచేయగలనని సభాపతి కోరారు.

నిరవధికంగా యీ తీర్మానాన్ని నిలిపి వుంచగలనని సభాపతి అటు నిమ్మట ప్రకటించారు.

పంజాబీ మహా విషయం సమగ్రంగా రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ సంఘం పరిశీలించిందని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు. స్వర్గీయ నెహ్రూ కూడ యీ విషయమై సమగ్రంగా ఆలోచించి పరిశీలించారు. సంత్ ఫతేసింగ్ శ్రీ నెహ్రూతో అనేక దఫాలు చర్చలు జరిపారు.

రాష్ట్రంలో సమైక్యత సాధించటానికి శిక్కులకు లాభం చేకూర్చడానికి ప్రాంతీయ భాషా మాత్రం రూపొందించబడిందని శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో అన్నారు.

ఈ ప్రాంతీయ భాషా మాత్రం పరిగా పని చేయటం లేదని సంత్‌ఫతేసింగ్ ప్రధానికి విన్నవించుకొన్నారు. పంజాబీ భాషకు, గురుముఖి లిపికి పరిపాలన వ్యవహారాలలో ప్రధాన స్థానం యివ్వటం లేదు. రాష్ట్రంలో శిక్కులకు వ్యతిరేక చర్యలు జరుగుతుండటం చేత శిక్కులకు ఆందోళన కలుగుతున్నదని సంత్‌ఫతేసింగ్ ప్రధానికి తెలియజేశారు.

గత రెండు రోజులుగా చెప్పుకోతగినంత సంఖ్యలో పాక్ అతిక్రమణదారులు జమ్మూ కాశ్మీరులో జొరబడ్డారని బదిలక తీ వివరణమనీ ప్రధాని తమ ప్రసంగంలో పేర్కొంటూ యిట్టి క్లిష్ట స్థితిలో తమ కోర్కెకై పట్టుదల వహించక ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఆయన సంత్ ఫతేసింగ్‌ను కోరారు.

భారతదేశ క్షేమం దృష్ట్యా పంజాబు రాష్ట్రం అవిభక్తంగానే వుండి అభివృద్ధి చెందాలని తమను సంత్‌ఫతేసింగ్ ఈ నెల 7, 8 తేదీలలో కలుసుకొన్నప్పుడు ప్రధాని ఆయనకు స్పష్టం చేశారు.

నేడు లోక్ సభలో ప్రధాని సంత్ ఫతేసింగ్‌తో జరిపిన చర్చలపై శ్రీ నందా సమర్పించిన పత్రంలో యీ విషయంతెలియజేయబడింది.

పంజాబీ మనస్సులలోను, సంత్ ఫతేసింగ్ మనస్సులోనూ గల భయాందోళనను తొలగించేందుకు తాము శక్తివంచన లేకుండా ప్రయత్నించ గలమని కూడ ప్రధాని హామీ యిచ్చారు.

లోక్‌సభకు యీ పత్రం సమర్పించిన నిమ్మట, పంజాబీ సుభాకై ఆందోళన ప్రారంభించగలమని శ్రీ హెచ్.సి.మాథుర్ (కాంగ్రెసు) మరో 8 మంది ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానం పై ప్రస్తుత చర్చ జరుపవద్దని శ్రీ నందా కోరారు.

ఎమెన్‌లో అంతర్యుద్ధం ఆంతమొందించే యత్నం

పైజల్‌తో చర్చలకు నాసర్ సౌదీ అరేబియాకు రాక

కైరో ఆగస్టు 23

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న రాత్రి జెడ్డా చేరినప్పుడు ఆయనకు సౌదీ అరేబియా రాజు ఫైజల్ స్వాగతం యిచ్చినట్లు కైరో రేడియో ప్రసారం చేసింది యెమెన్‌లో అంతర్యుద్ధాన్ని అంతమొందించేందుకు ఈ యిరువురు రాజ్యాధినేతలు ముఖ్యమైన చర్చలు జరుపనున్నారు

సూయజ్ రేవునుండి అధ్యక్షుడు శ్రీ నాసర్ తమ స్వంతనౌకలో ప్రయాణం చేశారు. యువరాజు, సీనియర్ అధికారులు సైన్యాధికారులు మొదలయిన వారంతా ఫైజల్ రాజుతోబాటు శ్రీ నాసర్‌కు స్వాగతం ఇచ్చేందుకై వచ్చారు.

యెమెన్‌లో మూడు సం. లనుండి జరుగుతున్న అంతర్యుద్ధం ఈ ఇరువురి చర్చలవలన అంతమొందవచ్చునని పలువురు భావిస్తున్నారు. యెమెన్‌లో శ్రీ అబ్దుల్లా అల్‌సలాల్ అధ్యక్షతన గల రిపబ్లిక్ ప్రభుత్వానికి ఈజిప్షియన్ సైనిక దళాలు, పదేపదేచ్యుతులైన యిమామ్ రాజుకు సౌదీఅరేబియాకు సైన్యాలు సహాయాలను యిస్తున్నాయి.

శ్రీ నాసర్ రాగానే 21 సార్లు ఫిరంగులు మోగాయి. ఫైజల్ రాజు ఆయన ప్రధానితో సైనిక వందనం స్వీకరించారు. రెండు [illegible] జాతీయ గీతాలు ఆలాపించబడ్డాయి.

శ్రీ నాసర్ ఎదేయాలన్న ఒక సంభవనతో నిత్ అయినను ఫైజల్‌రాజు తీసుకుని వెళ్లారు. అప్పుడు వారిరువురు సోదరులవలె సంభాషించుకున్నారు అని కైరో రేడియో ప్రసారం చేసింది. నిన్న రాత్రి అధ్యక్షుడు శ్రీ నాసర్ గౌరవార్థం ఫైజల్ రాజు విందు చేశారు.

యెమెన్ అధ్యక్షుడు సలాల్‌ను ఆయన అనుచరులను బంధవిముక్తులను చేశారో ఉన్న ఈజిప్టు దళాలను ఉపసంహరించవలసిందిగా కోరుతూ యెమెన్‌రిపబ్లికన్ అసంతృప్తి దారులు శ్రీ నాసర్‌కు, ఫైజల్‌రాజుకు లేఖ పంపారు.

యెమెన్ రిపబ్లికన్ అసంతృప్తిదారుల నాయకుడు శ్రీ షేక్ అలితిన్‌నాజి సంతకం చేసిన యీ లేఖని నేడు ఏడెన్‌లో ప్రచురార్థం విడుదల చేశారు. ఈ యిరువురు రాజ్యాధినేతలు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావాలని ఆ లేఖలో కోరటం జరిగింది.

విద్యుత్ పనివారి సమ్మె నిషేధం

దేశరక్షణ నిబంధనల ప్రయోగం: పిల్లలమర్రి విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 22 : రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి పనివారు, హైదరాబాదులోని వాటర్‌వర్క్స్ పనివారు, పి. డబ్ల్యు.డి. వర్క్‌షాప్‌లలోని కార్మికులు యీనెల 27 నుంచి తలపెట్టిన సమ్మెను నిషేధించడంతో రాష్ట్రప్రభుత్వం దేశరక్షణ నిబంధనలను వినియోగించడాన్ని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకట్యాన్ని వ్యతిరేకించారు.

శ్రీ పిల్లలమర్రి నేడు శాసన సభలో ప్రకటించిన ప్రతిపాదనలు సమ్మె చేసేవారి పట్ల చర్య ఎంతో అభ్యంతరకరమైనవి.

ఉక్కు ఫర్నిచర్
సుఖమునకై తయారైనవి
పొదుపునకు తగ్గ ధరలు



* ఒకటుగల గొట్టపు కుర్చీ

గొట్టపు వాతబల్ల
OBT-1
15"x24"x29½"



యూనియన్ ఇంజనీరింగ్ కంపెనీ
AA/6, ఆనంద్ పర్వతి, న్యూ టాకీస్ రోడ్, న్యూఢిల్లీ-5.
ఫోన్ 55565 తంతి: YASHI

విక్రయించు మెసర్స్ వినోద్ నాథ్ అండ్ కంపెనీ,
84/1, లిన్ స్ట్రీట్ టాక్ కోట్, మద్రాసు-5. ఫోన్: 82640.
అసోసియేటెడ్ ఎంటర్‌ప్రైజెస్ కళాభవన్,
నెం. 11, రసపురం, విశాఖపట్నం-6 ఫోన్. 3142.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor: S Sambhu Prasad, Phone: Vijayawada 2667 2660.